నమస్తే తెలంగాణ

ఖమ్మం

వాతావరణం
గరిష్ఠం 32°
కనిష్ఠం 14°

బుధవారం 3, జనవరి 2018 ntnews.com ntkhammam.com పేజీలు : 20



హ్యాపీ న్యూ ఇయర్ సర్..

సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అజయ్

13లో..



జెట్‌స్పీడ్‌గా..

బీటీపీఎస్

- యుద్ధ ప్రాతిపదికన భద్రాద్రి పవర్ ప్లాంట్ పనులు
- అనుకున్న సమయానికి పూర్తయ్యే విధంగా ముందుకు..
- పనుల్లో 14ఏజెన్సీలు.. 1600 మందికి పైగా కార్మికులు
- నిరంతరం పనులు పర్యవేక్షిస్తున్న జెన్కో, భెల్ అధికారులు

5లో..

బీటీపీఎస్ చిమ్నీల నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం..

అన్ని అనుమతులు రావడంతో బీటీపీఎస్ పనులు జెట్‌స్పీడ్‌తో కొనసాగుతున్నాయి.. అనుకున్న సమయానికి ప్లాంట్ నిర్మాణం పూర్తిచేయడమే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు రాకుండా చేయడమే లక్ష్యంగా మణుగూరు, పినపాక సరిహద్దులో టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి.. 14 ఏజెన్సీల ద్వారా సుమారు 1600 మంది కార్మి కులు పనిచేస్తున్నారు. జెన్కో, భెల్ తరపున సుమారు 100 మంది ఇంజనీర్లు పనులు పర్యవేక్షిస్తున్నారు. చిమ్నీ, బాయిలర్స్, టీజీ బిల్డింగ్స్(పవర్‌హౌజ్), స్విచ్‌యార్డు, కోల్ ప్లాంట్ పనుల్లో వేగం పుంజుకుంది.. బొగ్గు, నీరు, ఇతర వనరులు అనుకూలంగా ఉండటంతో రాబోయే రోజుల్లో బీటీపీఎస్ వెలుగుల మణిహారంగా నిలువనుంది.

- మణుగూరు, నమస్తేతెలంగాణ

100%

ఉత్తీర్ణతకు..



పదో తరగతిలో స్పెషల్ టెస్టులు షురూ..

రెండు జిల్లాల్లో అమలు చేస్తున్న విద్యాశాఖ

పర్యవేక్షిస్తున్న డీఈఓ, డీసీఈబీ సెక్రెటరీ

5లో..

భూసేకరణ వివరాలు

వెంటనే సమర్పించాలి..

- వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఎస్‌కే జోషి
- జిల్లాలో భూసేకరణకు రూ. 110 కోట్లు ఖర్చు
- కలెక్టర్ లోకేష్‌కుమార్

13లో..

24గంటల ఉచిత విద్యుత్

చారిత్రాత్మకం..

జనవరి ఫస్ట్ దేశంలోనే నూతన శకానికి నాంది పలికిన రోజు

- రాబోయే రోజుల్లో మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణ విరాజిల్లనుంది
- రైతుబాంధవుడు సీఎం కేసీఆర్..
- టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు.., ఐడీసీ చైర్మన్ బేగ్
- ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

3లో..



అల్లీపురంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఐడీసీ చైర్మన్ బేగ్, రైతులు

జక్కేపల్లి ఎంపీటీసీ టీఆర్ఎస్ అభ్యర్థిగా

బానోతు వీరభద్రమ్మ నామినేషన్



నామినేషన్ వేస్తున్న టీఆర్ఎస్ అభ్యర్థి వీరభద్రమ్మ, పార్టీ నాయకులు



కూసుమంచిలో ర్యాలీలో పాల్గొన్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు

భారీ ర్యాలీ.. తరలివచ్చిన గులాబీదళం

మంత్రి తుమ్మలకు గిఫ్ట్‌గా ఇస్తాం : సుధాకర్‌రెడ్డి

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 2 : జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు టీఆర్ఎస్ అభ్యర్థిగా బానోతు వీరభద్రమ్మ మంగళవారం నామినేషన్ దాఖలుచేశారు. కూసుమంచి మండలం గంగబండతండాకు చెందిన వీరభద్రమ్మ 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసిన వీరభద్రమ్మ స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందగా, ఆ కుటుంబం గత పాలేరు ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు కూసుమంచిలోని నామినేషన్ కేంద్రం వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధన్‌రాజ్, సహాయ అధికారి ఎంపీడీవో విద్యాచందన, తహసీల్దార్ జీ.కృష్ణాలకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందించారు.

గుబాళించిన గులాబీ జెండా...

ఈ నామినేషన్ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మండలవ్యాప్తంగా వందలాది మంది కార్యకర్తలు, జక్కేపల్లి, మల్లేపల్లి గ్రామాల నుంచి కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి రోడ్డు నుంచి ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయం వరకు చేరుకున్నారు. టీఆర్ఎస్ జిందాబాద్, కారు గుర్తుకే మన ఓటు అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

మంత్రికి గిఫ్ట్‌గా ఇస్తాం : సుధాకర్‌రెడ్డి

జక్కేపలి ఎంపీటీసీ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు వీరభద్రమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు నూతన సంవత్సరం సందర్భంగా గిఫ్ట్‌గా ఇవ్వబోతున్నామని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బి.సుధాకర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ జూకూరి గోపాల్‌రావు, ఎంపీపీ రామసహాయం వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ వడ్డియా రాంచంద్రు నాయక్, వైస్ ఎంపీపీ బారి శ్రీను, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ రవికుమార్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంటూరి శేఖర్, రైతు సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు వీరవెల్లి నాగేశ్వరరావు, జర్పుల బాలాజీనాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆసీఫ్‌పాషా, మండల మహిళ అధ్యక్షురాలు మందడి పద్మారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బజ్జూరి రాంరెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్‌కె రంజాన్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త వెంకటరెడ్డి, ఎస్‌పీ రెడ్డి, కొత్త జీవన్‌రెడ్డి, అంజిరెడ్డి, రామిరెడ్డి, చంద్రారెడ్డి, తోటకూరి నాగేశ్వరరావు, మల్లయ్య, అజయ్‌బాబు, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



టీఆర్ఎస్ అభ్యర్థి వీరభద్రమ్మ

జక్కేపల్లి ఎంపీటీసీకి 9 నామినేషన్లు

బరిలో నలుగురు అభ్యర్థులు

జక్కేపల్లి ఎంపీటీసీ ఉపఎన్నికకు 9 నామినేషన్లు దాఖలైయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా సాక్షరభారత్ అధికారి ధన్‌రాజ్ తెలిపారు. మంగళవారం నామినేషన్ ప్రక్రియ ముగించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మొత్తం 9 నామినేషన్లు వచ్చాయన్నారు. అందులో నాలుగు పార్టీలకు చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు అందించారని తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గంగబండతండాకు చెందిన బానోతు వీరభద్రమ్మ రెండు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. అలాగే టీడీపీ అభ్యర్థిగా గోరిలపాడుతండాకు చెందిన బానోతు సక్కి రెండు నామినేషన్లు, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా గంగబండతండాకు చెందిన బోడ ఉపేంద్రమ్మ రెండు నామినేషన్లు, సీపీఎం పార్టీ అభ్యర్థిగా మునిగేపల్లి గ్రామానికి చెందిన బానోతు భారతి రెండు నామినేషన్లు దాఖలు చేయగా, ఇండిపెండెంట్ అభ్యర్థిగా బానోతు భారతి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈనెల 3న నామినేషన్ల పరిశీలన, 4న ఫిర్యాదులు చేసుకునే అవకాశం ఉంటుంది. అనంతరం 5నుంచి 6వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. అనంతరం ఈనెల 11న పోలింగ్, 13న ఫలితాలు విడుదల అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి విద్యాచందన, ఈవోఆర్డీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి ధన్‌రాజ్


నిజాయితీని చాటుకున్న విలేకరి...

వేంసూరు, జనవరి 2: నగదు కోసం అడ్డదారులు తొక్కుతున్న ఈరోజుల్లో తనకు దొరికిన రూ.లక్ష విలువ చేసే బంగారు గొలుసును(బ్రాస్‌లెట్) తిరిగి అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు మండలంలోని నవతెలంగాణ విలేకరిగా పనిచేస్తున్న రాఘవ. వివరాల్లోకెళ్తే... ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న నర్సమ్మ తనయుడు నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం బ్రాస్‌లెట్ వేసుకుని వేంసూరులోని స్నేహితులను కలిసేందుకు వచ్చి తిరిగి వెళ్తుండగా దారిలో తన చేతికి ఉన్న బ్రాస్‌లెట్‌ను పోగొట్టుకున్నాడు. దానికోసం తల్లిదండ్రులతో కలిసి వెతికినా దొరకలేదు. అయితే వేంసూరు సెంటర్‌లో ఫొటోస్టూడియో నిర్వహిస్తున్న విలేకరి రాఘవ భార్య మీనాకు భోజనానికి మధ్యాహ్న సమయంలో ఇంటికి వెళ్తుండగా రోడ్డుపక్కన పడి ఉన్న బ్రాస్‌లెట్‌ను చూసి తీసుకుని వెంటనే భర్తకు విషయం చెప్పి అందజేసింది. దీంతో బ్రాస్‌లెట్ పోగొట్టుకున్న నర్సమ్మకు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో బీ.గోవిందరావు, ఈఓఆర్డీ బీ.అశోక్‌ల సమక్షంలో అందజేశారు. దీనితో రాఘవ నిజాయితీని తోటి విలేకరులు, అధికారులు, సర్పంచ్‌లు మెచ్చుకొని అభినందించారు.



బంగారు గొలుసును నర్సమ్మకు అందజేస్తున్న విలేకరి రాఘవ

కాలం చెల్లకుండానే కాలిపోయిన మందులు





బావిలో పడేసిన వివిధ రకాల మందులు, కాలం చెల్లకుండానే కాలిపోయిన మందులు

- ▲ ఆరోగ్య సిబ్బంది ద్వారానే దుర్వినియోగం?
- ▲ ప్రజల మందుల బుగ్గిపాలు

తల్లాడ, జనవరి 2 : ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి మందులను పంపిణీ చేస్తుంటే.. కొందరు వైద్యసిబ్బంది ప్రజలకు ఉపయోగపడే మందులను బుగ్గిపాలు చేసిన సంఘటన మండలపరిధిలోని అన్నారుగూడెంలో చోటుచేసుకుంది. ప్రభుత్వం వైద్య, ఆరోగ్య విధానాలపై ఎప్పటికప్పుడు ప్రణాళికలు సిద్ధం చేస్తుండగా కింది స్థాయి సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వివరాలలోకి వెళ్తే... మండలపరిధిలోని అన్నారుగూడెం సబ్‌సెంటర్ పరిధిలో గోపాలపేట, అన్నారుగూడెం గ్రామాల ప్రజలకు సుమారు 8వేల మందికి ఇద్దరు ఏఎన్ఎంలు వైద్యసేవలు అందిస్తున్నారు. సబ్‌సెంటర్‌లో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు అవసరమైన మందులను వారికి ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించి అవి కాలం చెల్లినవని స్థానికంగా ఉన్న బావిలో పడేశారు. కొన్ని మందులను సబ్‌సెంటర్ సమీపంలోనే కాల్చి బూడిద చేశారు. ఈ మందులలో కొన్ని 2018, 2019వరకు పనిచేసేవి కనిపించడంతో స్థానిక ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రోగులకు సబ్‌సెంటర్‌కు వెళ్ళినప్పుడు సరిగా మందులు ఇవ్వకుండా ప్రజాధనాన్ని నిర్లక్ష్యంగా కాల్చివేశారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏఎన్ఎంలు సరిగా వైద్యం అందించలేదంటూ గ్రామస్తులు ఆరోపించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినవారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

డీఎంహెచ్ఓ కొండల్‌రావు వివరణ...

జిల్లా వైద్యాధికారి కొండల్‌రావును పై విషయమై వివరణ కోరగా అన్నారుగూడెంలో ప్రజలకు అవసరమైన మందులను కాల్చి బూడిద చేసిన సంఘటన తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై డిప్యూటీ డీఎంహెచ్ఓతో బుధవారం విచారణ చేపడతామన్నారు. వాస్తవం అని తేలితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సత్తుపల్లి రూరల్, జనవరి 2 : మండలపరిధిలోని కిష్టారం గ్రామం వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటనలో ఓ వ్యక్తి మంగళవారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామానికి తొమ్మండ్రు ముత్తయ్య(35) మంగళవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. ఆయన మృతదేహానికి ఖమ్మంలోనే పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు మృతదేహాన్ని అప్పగించి, కేసును సీఐ వెంకట నర్సయ్యా పర్యవేక్షణలో హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన తొమ్మండ్రు ముత్తయ్య

నిప్పంటుకుని వృద్ధురాలి మృతి

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 2 : ప్రమాదవశాత్తు నిప్పంటుకుని ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన తుర్కగూడెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలంలోని తుర్కగూడెం గ్రామానికి చెందిన భద్రమ్మ(65) గత కొంత కాలంగా మతిస్థిమితం లేకుండా ఉంటుంది. ఆమె ఓ గుడిసెలో ఉంటూ జీవిస్తుంది. అయితే మంగళవారం ఉదయం వంట చేస్తుండగా, ఆమె దుస్తులకు మంటలు అంటుకున్నాయి. దీంతో స్థానికులు చూసి మంటలు ఆర్పేశారు. రాత్రి ఆమె మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.



మృతిచెందిన వృద్ధురాలు

పలువురిని పరామర్శించిన డీసీసీబీ చైర్మన్ మువ్వా

పెనుబల్లి, జనవరి 2 : మండల పరిధిలో లంకపల్లి, లింగగూడెం గ్రామాల్లో మంగళవారం డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు పలువురిని పరామర్శించారు. డిసెంబర్ 31రాత్రి గ్రామానికి చెందిన ఉల్లిబోయిన సత్యనారాయణ రోడ్డుప్రమాదంలో మృతిచెందడంతో ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబాన్ని ఆదుకునేందుకు అన్నివిధాలా సహాయసహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు మోరంపూడి బాబురావు, కనగాల వెంకటరావు, జక్కంపూడి రాజేశ్వరరావు, నర్సింహారావు, మందపాటి వెంకటరెడ్డి తదితరులున్నారు.





లంకపల్లిలో సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మువ్వా, లింగగూడెంలో రామారావును పరామర్శిస్తున్న మువ్వా

లింగగూడెంలో ఎంపీపీ భర్తను పరామర్శించిన మువ్వా...

టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎంపీపీ భర్త చీకటి రామారావును లింగగూడెం ఆయన స్వగృహంలో పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రామారావును పరామర్శించి యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో విశ్రాంతి తీసుకోవాలని, ఆరోగ్యం కుదుటపడిన తర్వాతే కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు చెక్కిలాల లక్ష్మణ్‌రావు, పెనుబల్లి సొసైటీ ఉపాధ్యక్షులు మరకాల నరోత్తమ రెడ్డి, పాతకారాయిగూడెం సొసైటీ చైర్మన్ చింతనిప్పు శ్రీనివాసరావు, తాళ్ళపెంట సర్పంచ్ బండి రాఘవులు, తాళ్ళూరి శేఖర్‌రావు, మోరంపూడి బాబురావు, చంద్రుగొండ ఎంపీపీ బాలునాయక్, మేడా మోహన్‌రావులతో పీఠాధ్రీయ మండల అధ్యక్షులు టీవీ.రామారావు, ఖాసీం సాహెబ్, అబ్రహం, నాగయ్య, అభయ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు అన్నపురెడ్డి సుంకయ్య, వెలివల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నిరంతర విద్యుత్ చారిత్రాత్మక నిర్ణయం

పలు చోట్ల సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

రఘునాథపాలెం, జనవరి2 : యావత్ భారతదేశం హర్షించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో 24గంటల ఉచిత విద్యుత్‌కు రూపకల్పన చేసి రైతు బాంధవుడిగా నూతన శకానికి నాంది పలికారని టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ చైర్మన్ షేక్ బుడాన్ బేగ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయరంగానికి నిరంతరాయంగా విద్యుత్ ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల సోమవారం ఖమ్మం నగరం అల్లీపురం రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐడీసీ చైర్మన్ మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు జరిగితే రాష్ట్రం అంధకారం అవుతుందని సమైక్య పాలకులు వితండ వాదన చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబిడ్డగా రైతుల కష్టాలను ప్రత్యక్షంగా చవిచూసిన మహానేత రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు.

గత పాలకుల హయాంలో కేవలం 650మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగితే..రాష్ట్ర ఏర్పాటు తరువాత 850మెగావాట్ల విద్యుత్ రాష్ట్రంలో ఉత్పత్తి జరుగుతోందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి దానిని 1320మెగావాట్లకు చేసి ఎత్తిపోతల పథకాలకు సైతం ఉచితంగా విద్యుత్‌ను అందించే బృహత్తర కార్యానికి సీఎం కేసీఆర్ కార్యాచరణ చేయబోతున్న విషయాన్ని తెలియజేశారు.



అల్లీపురంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఐడీసీ చైర్మన్ బుడాన్ బేగ్, రైతులు



మల్లేపల్లిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

నిరంతరం విద్యుత్ పట్ల హర్షిస్తున్న రైతులు..

బీరెడ్డి నాగచంద్రారెడ్డి, జిల్లా పార్టీ నాయకులు

రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బీరెడ్డి నాగచంద్రారెడ్డి అన్నారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. రాష్ట్రం రైతాంగాన్ని ఆర్థిక బలోపేతం చేసే విధంగా కేసీఆర్ రాష్ట్రంలో కేసీఆర్ రైతు పక్షాన నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. జిల్లా నాయకుడు రావూరి సైదుబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు, మందడపు సుధాకర్, 7వ డివిజన్ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, రావూరి సైదుబాబు, డివిజన్ పార్టీ అధ్యక్షుడు సంక్రాంతి నాగేశ్వరరావు, నాయకులు ఆళ్ల వెంకటరెడ్డి, పత్తిపాటి వెంకటేశ్వర్లు, సామినేని రాంబాబు, వెనిగండ్ల నాగేశ్వరరావు, చల్లగండ్ల నాగేశ్వరరావు, రావూరి సాంబయ్య, బాలకృష్ణ, దొడ్డా వెంకటేశ్వర్లు, జువ్వాజి బాబు, కత్తి శంకర్, వెనిగండ్ల కృష్ణయ్య, పుల్లిమల నర్సయ్య, పీ లక్ష్మయ్య, షేక్ హుస్సేన్, రావూరి సత్యం, సామినేని సైదులు తదితరులు పాల్గొన్నారు.

మల్లేపల్లిలో క్షీరాభిషేకం..

24గంటలు విద్యుత్ అందించడం పట్ల మల్లేపల్లి రైతులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మల్లేపల్లి పంచాయతీ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ అజ్మీరా వీరూనాయక్, మందడపు నర్సింహారావు, వీవీపాలెం సొసైటీ ఉపాధ్యక్షుడు ధరావత్ రామ్మూర్తి నాయక్, తెలంగాణ జాగృతి నియోజకవర్గ కన్వీనర్ బానోతు ప్రమీల, ఎంపీటీసీ గుణగంటి సాయిలు, వార్డు సభ్యుడు పవన్‌నాయక్, మాన్యనాయక్ పాల్గొన్నారు.

కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు పలువురి శుభాకాంక్షలు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మదన్‌లాల్



జేసీకి శుభాకాంక్షలు తెలుపుతున్న రెవెన్యూ సంక్షేమ సంఘం నాయకులు

ఖమ్మం సిటీ, జనవరి2 : వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ మంగళవారం జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌ను ఆయన చాంబర్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు చెప్పారు. ఎమ్మెల్యేతో పాటు ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలో అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. పనుల పురోగతిపై మాట్లాడారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జడ్ రాందాస్‌ను టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు పొట్టపెంజర రామయ్య కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌ను, జాయింట్ కలెక్టర్ టీ వినయ్‌కృష్ణారెడ్డిని, ఆర్డీఓ పూర్ణచంద్రను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు సున్నం రామారావు తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చర్ల శ్రీనివాస్, కోశాధికారి ధరావత్ భాస్కర్, భూక్యా శ్రీనివాస్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బీఎం నర్సింహారావు, చీమల నాగేంద్రబాబు, ఆర్ వెంకటేశ్వర్లు, బంక భాస్కర్, సైదులు తదితరులున్నారు. కలెక్టర్ లోకేష్‌కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర ఉపాధి హామీ మండలి డైరెక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మంగళవారం ఆయన చాంబర్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

త్రివేణిలో గణిత మోటివేషన్ తరగతులు

ఖమ్మం ఎడ్యుకేషన్ : నగరంలోని త్రివేణి పాఠశాలలో మంగళవారం గణిత మోటివేషన్ తరగతులు నిర్వహించారు. అంతర్జాతీయ శిక్షణ పొందిన ట్రైనర్ సాయికిరణ్.. గణితంలోని మెళుకువలను, జ్ఞాపకం ఉంచుకునే పద్ధతులను, ఇతర సమస్యలను అతి తక్కువ సమయంలో సాధించే విధానాలను, పరీక్షలలో భయం అధిగమించే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి-త్రివేణి విద్యాసంస్థల అధిపతి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, సీఆర్ఓ మురళీకృష్ణ, ముస్తఫా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ట్రైనర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపిన అభిలాష్

ఖమ్మం సిటీ, జనవరి2 : రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టీఆర్‌ఎస్ ఖమ్మం నగర యువజన నాయకులు తూముల అభిలాష్ మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న అభిలాష్

టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

ఖమ్మం, నమస్తేతెలంగాణ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ నుంచి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని ఆ పార్టీ నగర అధ్యక్షుడు కమర్తపు మురళి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఖమ్మం రోటరీనగర్‌లోని స్థానిక ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుంచి జనవరి 11వ తేదీ వరకు ఖమ్మంలోని యాభై డివిజన్ల పరిధిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సంక్రాంతి ముగ్గుల పోటీల వేడుకలు ప్రారంభిస్తున్నామని చెప్పారు. రోజుకు ఐదు డివిజన్ల పరిధిలో ముగ్గుల పోటీలు ఉంటాయని, గెలుపొందిన మహిళలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతుల తోపాటు పాల్గొన్న ప్రతీ మహిళకు కన్సోలేషన్ ప్రైజ్‌లు ఉంటాయన్నారు. వాటిని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అందజేస్తారని మురళి వెల్లడించారు. కాగా డివిజన్ల వారీగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొంది మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు సొంతం చేసుకున్న మొత్తం 150 మందికి కలిపి ఈనెల 12వ తేదీన మెగా పోటీల కార్యక్రమం ఉంటుందన్నారు. ఈనేపథ్యంలో ఒక్కో డివిజన్‌లో టీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి ముగ్గుల పోటీల విజయవంతానికి స్థానిక కార్పొరేటర్లు, టీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. సమావేశంలో కార్పొరేటర్లు నాగండ్ల కోటి, కురాలకు వలరాజు, మందడపు మనోహర్, పాలడుగు పాపారావు, దోరేపల్లి శ్వేత, కుమ్మరి ఇందిర, పోతుగంటి వాణి, టీఆర్‌ఎస్ నాయకులు బచ్చు విజయ్‌కుమార్, బుర్రి వినయ్‌కుమార్, ఆళ్ల అంజిరెడ్డి, నగర మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు కొల్లు పద్మ, కీసర పద్మజారెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు, టీఆర్‌ఎస్ పార్టీ యాభై డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమర్తపు మురళి

అన్నదాతలకు ఆసరా అడ్తీవ్యాపారులే..

విలేకరుల సమావేశంలో

వర్తకసంఘం అధ్యక్ష,కార్యదర్శులు కొప్ప, గుడవర్తి

ఖమ్మం వ్యవసాయం, జనవరి2 : అన్నదాతల కష్టసుఖాలలో పాలుపంచుకొని వారికి ఆసరగా నిలిచేవారు అడ్తీవ్యాపారులేనని వర్తకసంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు నరేష్‌కుమార్, గుడవర్తి శ్రీనివాసరావులు అన్నారు. మంగళవారం నగరంలోని వర్తకసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. దశాబ్దాల నుంచి రైతుల అవసరాలకు రుణసదుపాయం కల్పిస్తూ వారికి అండగా నిలబడటం జరుగుతుందన్నారు. అదే విధంగా మార్కెట్‌కు పంటను తీసుకువచ్చిన రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించడంలో సైతం వారు క్రియాశీలక పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. పంటను కొనుగోలు చేసిన ఖరీదుదారులు సకాలంలో అట్టి డబ్బు చెల్లించక పోయినప్పటికి అడ్తీదారులు మాత్రం రైతులకు చెల్లించడం జరుగుతుందన్నారు. దీంతో ఎందరో అడ్తీవ్యాపారులు అప్పులపాలు అయ్యి కుటుంబాలు చిన్నాభిన్నం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులలో సదరు వ్యాపారులపై మరింత ఆర్థిక భారం పడే విధంగా జీఓ నెంబర్ 58 విడుదల చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఒకేసారి రూ.25 లక్షల డిపాజిట్ చేయడం కష్టతరం అవుతుందన్నారు. అటు రైతులకు పెట్టుబడి పెట్టడం, ఇటు పెద్ద మొత్తంలో డిపాజిట్ చేయడం కష్టంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పెద్దలు తమ ఇబ్బందులను మరోమారు ఆలోచించాలని వారు విజ్ఞప్తి చేశారు. జీఓ నెంబర్ 58తో వచ్చే ఇబ్బందులను త్వరలోనే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, హరీష్‌రావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ దృష్టికి తీసుకవెళ్లడం జరుగతుందని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షుడు కురువెళ్ల ప్రవీణ్‌కుమార్, సహాయ కార్యదర్శి పత్తిపాక రమేశ్, దిగుమతిశాఖ అధ్యక్ష, కార్యదర్శులు వీరెల్లి యుగంధర్, మాటేటి రామారావు. పగడాల మోహన్‌రావు, వడ్డె నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొప్ప నరేష్‌కుమార్

'చలో హైదరాబాద్' జయప్రదం చేయండి..

మయూరిసెంటర్, జనవరి2 : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ..చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీలక్ష్మి నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా ఈ నెల 7వ తేదీన హైదారాబాద్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సాధన సమితి బాధ్యులు నగేష్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత సంవత్సరం జూన్ 2న భద్రాచలంలో ప్రారంభమైన ఈ పాదయాత్ర ఈ నెల 7న హైదరాబాద్‌కు చేరుకోనుందని, హైదరాబాద్‌లో జరిగే సభను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు కొండలు, వెంకటేశ్వర్లు, గణేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం దూదేకుల సంఘం నగర కమిటీ ఎన్నిక

మయూరిసెంటర్, జనవరి2 : ముస్లిం దూదేకుల సంఘం నగర కన్వీనర్‌గా షేక్ జానీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ మదార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు సిద్దాసాహెబ్, మదార్, షకీనా, రంజాన్, హుస్సేన్‌బీ, మదార్, రజియా, ఖాసీం, జానీ, మస్తాన్ తదితరులున్నారు.

వైద్యుల సమస్యలు పరిష్కరించాలి : ఐఎంఏ


మయూరిసెంటర్, జనవరి2 : వైద్యుల సమస్యలు పరిష్కరించాలని, (ఎంసీఐ) మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో రాబోతున్న నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)ను కేంద్రం తీసుకు వస్తుందని, అందుకు తాము ఐఎంఏ ఆధ్వర్యంలో వ్యతిరేకిస్తున్నామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీకళ, డాక్టర్ రెహనాబేగంలు అన్నారు. మంగళవారం నగరంలోని ధర్నాచౌక్‌లో వైద్యులు బ్లాక్‌డే సందర్భంగా కేంద్రానికి వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆయూష్ వైద్యులను ఒక బ్రిడ్జ్‌కోర్స్ ద్వారా అల్లోపతి వృత్తిలో చేర్చడం సరైంది కాదని వారన్నారు. ఎన్ఎంసీను వ్యతిరేకిస్తున్నామని, కేంద్రం ఈ ఆలోచనను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 6 గంటల వరకు బ్లాక్ డేలో భాగంగా నిరసన చేపట్టామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంధ్యారాణి, బొల్లికొండ శ్రీనివాసరావు, శైలజ, కిషోర్‌బాబు, సతీష్‌బాబు, నారాయణ, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఐఎంఏ సభ్యులు

వెంకన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలి..

రఘునాథపాలెం, జనవరి2 : జీవిత భీమా సంస్థలో పని చేస్తూ ఆమెరికాలో జరిగే ప్రపంచ దేశాల సదస్సుకు ఎంపికైన తొడిగ వెంకన్న యాదవ్‌ను యువత ఆదర్శంగా తీసుకొని సమాజంలో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిలకల వెంకనర్సయ్య యాదవ్ యువతకు పిలుపునిచ్చారు. 25దేశాలు పాల్గొనే అమెరికా సదస్సుకు ఎంపికైన తొడిక వెంకన్నకు మంగళవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ..యాదవ ముద్దు బిడ్డ ప్రపంచ దేశాల సదస్సుకు పాల్గొనే అవకాశం లభించడం పట్ల గర్విస్తున్నామన్నారు. సదస్సులో ఎల్ఐసీ సంస్థ విశిష్టతను ప్రపంచ దేశాలకు తెలియజేసి పర్యటనను సక్సెస్‌గా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. పొదిల సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సింగాల భిక్షం, జిల్లా మహిళా అధ్యక్ష, కార్యదర్శులు చింతలచెరువు లక్ష్మి, కనకబండి విజయలక్ష్మి, జడ మల్లేష్, మేడెబోయిన నగేష్, తెల్లబోయిన రమణ, వాకదాని శ్రీనివాస్, మల్లేష్, నాగేశ్వరరావు, పొదిల భూపతి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



వెంకన్నను సన్మానిస్తున్న దృశ్యం

వ్యక్తిని గాయపర్చిన వారిపై కేసు నమోదు

ఖమ్మం క్రైం, జనవరి2 : పాత గొడవల నేపథ్యంలో ఓ వ్యక్తిని కొంత మంది వ్యక్తులు చితకబాదిన ఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం అర్బన్ మండలం టేకులపల్లికి చెందిన ఉదయ్‌కుమార్ ఈ నెల 1వ తేదీ రాత్రి సుమారు 11:35 గంటల సమయంలో బస్సులో హైదరాబాద్ వెళ్తుండగా కాల్వొడ్డు ప్రాంతంలో అతను వెళ్తున్న బస్సును అనిల్, నాగరాజు, ఉషాకిరణ్‌లతో పాటు మరి కొంత మంది వ్యక్తులు అడ్డగించి ఉదయ్‌కుమార్‌ను కిందకు దింపి చితకబాదారు. ఈ ఘటనపై బాధితుడు తన తల్లిదండ్రులకు తెలపగా వారు మంగళవారం త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై త్రీటౌన్ ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి..

ఖమ్మం క్రైం, జనవరి2 : నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ప్రాంతంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. ఖమ్మం టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు రెండు నెలల క్రితం అభిరామ్ (20) అనే యువకుడు తనకెవరు లేరని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఓ మెడికల్ షాపు వద్దకు వెళ్లి పని కల్పించమని కోరాడు. సదరు మెడికల్ షాపు నిర్వాహకుడు అభిరామ్‌కు నెలకు రూ.2 వేలు జీతం ఇస్తానని చెప్పడంతో పనికి కుదిరాడు.

సోమవారం రాత్రి 11 గంటల సమయంలో అభిరామ్ టిఫిన్ చేసేందుకు తన స్నేహితుడి మోటారు సైకిల్ తీసుకుని వెళ్తుండగా అదుపుతప్పి ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ప్రహరీకి బలంగా ఢీకొట్టాడు. దీంతో అతని తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతని వద్ద ఎటువంటి గుర్తింపు కార్డులు లేనందున టూటౌన్ పోలీసులు ద్విచక్ర వాహనం ఆధారంగా విచారించారు. మరణించిన యువకుడు బస్టాండ్ ప్రాంతంలోని ఒక మెడికల్ షాపులో పనిచేస్తున్నాడని తెలిసింది.

సదరు మెడికల్ షాపు నిర్వాహకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అభిరామ్ గురించి తనకు పూర్తి సమాచారం లేదని మెడికల్ షాపు నిర్వాహకుడు చెప్పడంతో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీలో భద్రపర్చినట్లు టూటౌన్ సీఐ రాజిరెడ్డి తెలిపారు. యువకుని సంబంధీకులు ఎవరైనా ఉంటే ఖమ్మం టూటౌన్ పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు.

తహసీల్దార్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం సిటీ, జనవరి2 : ఖమ్మం జిల్లా తహసీల్దార్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ మంగళవారం తన చాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం విజయవంతం కావడం వెనుక తహసీల్దార్ల కృషి ఎంతో ఉందన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ తహసీల్దార్ల సంఘం (టీజీటీఏ) జిల్లా అధ్యక్షుడు తూమాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జీ నర్సింహారావు, కోశాధికారి డీ సైదులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కే చంద్రశేఖర్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శ్రీలత, రఘునాథపాలెం తహసీల్దార్ తిరుమలాచారి, కలెక్టర్ ఏఓ మదన్‌గోపాల్‌లున్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

టీపీటీఎఫ్ డైరీ ఆవిష్కరించిన ఎంఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి2 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) నగర శాఖ డైరీని అర్బన్ ఎంఈవో శ్రీనివాస్ ఆవిష్కరించారు. నగరంలోని రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ..ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ విజయ్, నగర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మీరా అన్వర్, కే వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్స్ రియాజ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మి వైభవ దీపిక నగర సంకీర్తన..

ఖమ్మం కల్చరల్, జనవరి2 : నగరంలోని గాంధీచౌక్ విజయ గణపతి దేవస్థానం నుంచి అష్టలక్ష్మీ వైభవ దీపిక మహిళా భక్త బృందం మంగళవారం నగర సంకీర్తన చేశారు. భక్తులు గోవిందనామ స్మరణతో నగరంలో ఆధ్యాత్మిక శోభను తెచ్చిపెట్టారు. కార్యక్రమంలో వైభవ దీపిక బాధ్యులు బిజ్జాల దుర్గ, కొడుమూరి మాధవి, హర్కార లలిత, కోటంరాజు కుముదిని, అనుముల రాణి, పసుమర్తి పద్మజ, కొదమసింహం భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ఖమ్మం మేత్రాసన సేవా సంస్థ

ఖమ్మం సిటీ, జనవరి2 : ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లాలో గత సంవత్సర కాలం నుంచి డీఎస్ఎస్‌కే (ఖమ్మం మేత్రాసన సేవా సాంఘిక సంస్థ) ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు, విద్యార్థులకు, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఖమ్మం మేత్రాసన సేవ సాంఘిక సంస్థ డైరెక్టర్ ఫాదర్ మేడేపల్లి కిరణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1985 సంవత్సరం ఏర్పాటు చేసిన సంస్థ 2016 అక్టోబర్ నుంచి 2017 డిసెంబర్ వరకు మధిర, బోనకల్, కారేపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో 100 గ్రామాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. నాయుడుపేట బిషప్ మైపన్‌పాల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. నిరుపేద మహిళలకు, వృద్ధులకు, దుప్పట్లు, దుస్తులు అందజేశామన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న యువకుని అరెస్ట్

ఖమ్మం క్రైం : వివాహిత మహిళను ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న యువకుడిని షీటీమ్ మంగళవారం అదుపులోకి తీసుకుంది. నగరంలోని సరితా క్లినిక్ సెంటర్ ప్రాంతంలో నివాసముంటున్న వివాహిత మహిళను దేవరకొండ నాగరాజు అనే వ్యక్తి ప్రేమ పేరుతో వేధిస్తూ ఆమె సెల్‌ఫోన్‌కు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుతున్నాడని, తనను పెళ్లి చేసుకోవాలని ఇబ్బంది పెడుతుండటంతో సదరు మహిళ షీటీమ్ పోలీసులను ఆశ్రయించింది. దీంతో షీటీమ్ బృందం సరితక్లినిక్ సెంటర్‌లో నిఘా పెట్టి నాగరాజును అదుపులోకి తీసుకోగా తనది కవిరాజ్‌నగర్ ప్రాంతమని, కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపాడు. అనంతరం నాగరాజును షీటీమ్ ఇన్‌చార్జ్ సీఐ అంజలి ఎదుట హాజరుపర్చగా కౌన్సిలింగ్ నిర్వహించి టూటౌన్ పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు

నిరుద్యోగులకు ఉపాధి కల్పనే జాగృతి లక్ష్యం..

మయూరిసెంటర్, జనవరి2 : నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధిని కల్పించడమే తెలంగాణ జాగృతి లక్ష్యమని జాగృతి జిల్లా కన్వీనర్ గుంటి సుందర్, ట్రైనింగ్ సెంటర్ కో ఆర్డినేటర్, జిల్లా కో కన్వీనర్ ఆమరణ శ్రీనులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో జరిగిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగ యువకులకు ఉచితంగా శిక్షణను అందించి ఉపాధిని కల్పించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. జీఎస్టీ, లాజిస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, డ్యూటీ అండ్ వెల్‌నెస్ తదితర కోర్సులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడబడుతుందని వారన్నారు. పోలేపల్లి గ్రామ సర్పంచ్ వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జాగృతి స్కిల్స్ మొబిలైజర్ రామారావు, సిబ్బంది సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన భద్రాద్రి పవర్‌ప్లాంట్ నిర్మాణం

- ప్లాంట్ నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్న జెన్‌కో, భెల్ అధికారులు
- అనుకున్న సమయానికి పవర్‌ప్లాంట్ పూర్తే లక్ష్యంగా జెన్‌కో అధికారుల చర్యలు
- 14ఏజెన్సీలు పనులు కొనసాగింపు... శ్రమిస్తున్న1600మందికి పైగా కార్మికులు
- పనుల పురోగతిని పరిశీలిస్తున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


శరవేగంగా జరుగుతున్న భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ పనులు


నిర్మాణ పనులు పరిశీలిస్తున్న జెన్కో డైరెక్టర్(ప్రాజెక్టు) రాధాకృష్ణ

మణుగూరు, నమస్తేతెలంగాణ, జనవరి 2 : మణుగూరు, పినపాక సరిహద్దు ప్రాంతంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న 1080(4x270) మెగావాట్ల సామర్థ్యం గల భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్(బీటీపీఎస్) పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. అనుకున్న సమయానికి బీటీపీఎస్ నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించే లక్ష్యంగా పని చేస్తున్నారు. పినపాక, మణుగూరు మండలాల్లోని సుమారు 1050 ఎకరాల్లో 1080 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్‌ప్లాంట్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే భారీయంత్రాలు రావటంతో జెన్కో అధికారుల పర్యవేక్షణంలో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. 14 ఏజెన్సీల ఆధ్వర్యంలో సుమారు 1600మంది కార్మికులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఇక్కడ జెన్కో, భెల్ తరుపున సుమారు 100ఇంజనీర్లు పనిచేస్తూ పనులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విద్యుత్ ప్లాంట్ నందు కూలింగ్‌టవర్స్, బాయిలర్స్, ఈఎస్‌పీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే భెల్, జెన్కో అధికారులు పనుల్లో పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. అనుకున్న సమయానికి పవర్‌ప్లాంట్ పూర్తే లక్ష్యంగా జెన్‌కో, భెల్ అధికారులు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇక భద్రాద్రి పవర్ ప్లాంట్ బాయిలర్స్, టీజీ బిల్డింగ్స్(పవర్‌హౌజ్) చిమ్నీల నిర్మాణ పనులతోపాటు స్వచ్‌యార్డు, కోల్ ప్లాంట్ పనులు వేగంగా జరుగుతున్నాయి. మణుగూరు మండలం సాంబాయిగూడెం సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యాడ్‌కు భారీగా వాహనాల్లో యంత్రాలను, విద్యుత్‌ప్లాంట్ సామగ్రిని తరలిస్తున్నారు. ఇటీవల జెన్కో డైరెక్టర్(ప్రాజెక్టు) సీ. రాధకృష్ణ వచ్చి పనులను పరిశీలించి జెన్‌కో, భెల్ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడంతో విద్యుత్‌ప్లాంటు నిర్మాణపనులను వేగవంతం నిర్వహిస్తున్నారు. మణుగూరు, పినపాక మండలాల్లో జరుగుతున్న భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇటీవల పనులను పరిశీలించారు. ప్రత్యేకంగా జెన్‌కో, భెల్ అధికారులతో సమావేశమై అనుకున్న సమయానికల్లా పనులు పూర్తిఅయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన సహకారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

పక్కా ప్రణాళికతో ప్లాంట్ నిర్మాణపనులు..

టీఎస్ జెన్కో డైరెక్టర్ సీ.రాధాకృష్ణ



విద్యుత్‌ప్లాంట్ నిర్మాణపనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. అనుకున్న సమయానికి పూర్తిచేసి విద్యుత్ ఉత్పత్తిచేపట్టేలా పక్కాప్రణాళికతో పనులు వేగవంతం చేస్తున్నాం. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చిమ్నీల, బాయిలర్స్, టీజీ బిల్డింగ్స్(పవర్‌హౌజ్), స్విచ్‌యార్డు, కోల్‌ప్లాంట్ పనులు స్పీడ్‌గా జరుగుతున్నాయి. నిరంతరం పనుల పర్యవేక్షిస్తూ పనుల పురోగతిని అడిగితెలుసుకుని అందుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తున్నాం.

పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం...


బీటీపీఎస్ సీఈ పిల్లి బాలరాజు



భద్రాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణ పనులు పక్కా ప్రణాళికతో కొనసాగుతున్నాయి. అనుకున్న సమయానికి పవర్‌ప్లాంట్ పూర్తే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం. జెన్కో, భెల్ అధికారులం సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చుటకు పట్టుదలతో పనిచేస్తున్నాం. అనుకున్న సమయానికి పవర్‌ప్లాంట్ పూర్తే లక్ష్యం అందరం శ్రమిస్తున్నాం. నిరంతరం పనులను పర్యవేక్షస్తూ వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నాం.

పనులు త్వరగా పూర్తయ్యేలా సహకరిస్తున్నాం...

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జెన్కో, భెల్ అధికారులు నిత్యం ప్లాంట్‌నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ వేగంగా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల పవర్ ప్లాంట్ పనులను సందర్శించి పరిశీలించాను పనులు స్పీడ్‌గా జరుగుతున్నాయి. పనులు త్వరంగా పూర్తి అయ్యేందుకు అవసరమైన సహకారం అందజేస్తున్నాం.

స్పెషల్ టెస్ట్‌లు షురూ...

- ‘టెన్త్’లో వందశాతం ఉత్తీర్ణతకు చర్యలు
- రెండు జిల్లాల్లో అమలు
- పర్యవేక్షిస్తున్న డీఈఓ, డీసీఈబీ సెక్రెటరీ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2 : పదోవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికలు అమలుచేస్తోంది. విద్యార్థులకు టెన్త్ వార్షిక పరీక్షలను సులువుగా ఎదుర్కొనేందుకు అనేక పద్ధతులను ప్రవేశ పెడుతూ విజయవంతంగా అమలుపరుస్తోంది. ఇందులో భాగంగానే ఖమ్మం, కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలో పదవ తరగతి విద్యార్థులను నాలుగు స్పెల్స్‌లో స్పెషల్ టెస్ట్‌లు నిర్వహించేందుకు టైంటేబుల్‌ను ప్రకటించారు. జనవరి 2వ తేదీ నుంచి తొలివిడత స్పెషల్ టెస్ట్‌లు ప్రారంభించారు. అన్ని సబ్జెక్ట్‌ల్లో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేలా ప్రశ్నాపత్రాలను రూపొందించి ఈ పరీక్షలను అమలుచేసేందుకు డీఈఓ, డీసీఈబీ సెక్రటరీ పర్యవేక్షణ చేస్తున్నారు.

ఫలితాల మెరుగునకు ప్రత్యేక శ్రద్ధ...

విద్యార్థులను విజయపథంలో నడిపించేందుకు ఎక్కడా రాజీ పడొద్దని జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ స్పష్టంచేసిన నేపథ్యంలో విద్యాశాఖ ఇంకా ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ విద్యార్థులను సంసిద్ధులను చేస్తుంది. విద్యార్థులకు తొలుత పరీక్షలంటే భయాన్ని వీడి సమాధానాలు ఈజీగా రాసేందుకు వీలుగా అనేక స్పెషల్ టెస్ట్‌ల నిర్వాహణకు రూపకల్పన చేశారు. గతంలో ఉన్న స్థానాన్ని కాకుండా మెరుగుపర్చేందుకు నాణ్యత కూడిన ఫలితాలు రాబట్టేందుకు ప్రధానోపాధ్యాయులు స్పెషల్ టెస్ట్‌ల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చేలా ప్రోత్సహించాలని డీఈఓలు సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని, తొలుత స్పెషల్ టెస్ట్‌ల పేపర్లను వెంటనే వాల్యుయేషన్ చేసి సీ, డీ గ్రేడ్‌లను గుర్తించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

నాలుగు స్పెల్స్‌లో...

పాఠశాలల తరగతులను యధావిధిగా నిర్వహిస్తూ స్పెషల్ టెస్ట్‌లు నిర్వహించనున్నారు. ఉదయం 8గంటల నుంచి ఉదయం 9.30గంటల వరకు నిర్వహించనున్నారు. గంటన్నర సమయంలో పరీక్ష రాసేలా ప్రశ్నాపత్రాన్ని డీసీఈబీ రూపొందించింది. తొలి స్పెల్ జనవరి 2నుంచి జనవరి 8వరకు, రెండోవ స్పెల్ జనవరి 9నుంచి జనవరి 20వరకు, మూడోవ స్పెల్ జనవరి 22 నుంచి జనవరి 31 వరకు, చివరి స్పెల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 7వ తేది వరకు జరగనున్నారు. సబ్జెక్ట్‌ల వారిగా గణితం, తెలుగు, ఇంగ్లిష్, సోషల్, భౌతికశాస్త్రం, హింది పరీక్షలు నాలుగు స్పెల్‌లో జరగనున్నాయి.

సిలబస్ పూర్తి...

ప్రభుత్వ పాఠశాలన్నింటిలో అనుకున్న సమయాని కంటే ముందస్తుగానే అత్యధికశాఖ స్కూల్స్‌లో సిలబస్‌ను పూర్తిచేశారు. అన్ని సబ్జెక్ట్‌లకు ప్రాధాన్యతను కల్పిస్తునే గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్ట్‌లకు ఇంకాస్త ప్రాధాన్యతను కల్పిస్తూ ఆయా సబ్జెక్ట్‌ల్లో పరిపూర్ణత వచ్చేలా సూచనలతో ప్రాక్టీస్‌ను చేయించారు. ఉపాధ్యాయులు కల్పించిన శ్రద్ధ ఈ స్పెషల్‌టెస్ట్‌లో స్పష్టంకానుంది. ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తూ సిలబస్‌ను పూర్తిచేశారు. డిజిటల్ తరగతులను సైతం వినియోగించుకుంటూ విద్యార్థుల్లోని సందేహాలను నివృత్తి చేస్తూ తీర్చిదిద్దారు.

స్పెషల్ రివ్యూలు రెండు దఫాలుగా...

స్పెషల్ పరీక్షలు నిర్వహించి వాటిల్లో విద్యార్థులు కనబర్చిన ప్రతిభను రెండు దఫాలుగా సమీక్షంచనున్నారు. ఇందుకు సంబంధించి కూడా ఇప్పటికే ముందస్తుగా ప్రత్యేక టెస్ట్‌ల క్యాలెండర్‌లో మార్గదర్శకాలను పొందుపర్చారు. మొదటి, ద్వితీయ స్పెషల్ టెస్ట్‌ల ఫలితాలను జనవరి 23న సమీక్షించనున్నారు. తృతీయ, నాల్గొవ స్పెషల్ టెస్ట్‌ల ఫలితాలను ఫిబ్రవరి 9న సమీక్షించనున్నారు. విద్యార్థులకు సంబంధించి స్పెషల్ టెస్ట్‌ల వారిగా ఏఏ సబ్జెక్ట్‌లో ఏఏ సిలబస్‌ను ప్రశ్నాపత్రాల్లో కేటాయించారో స్పష్టంగా పేర్కొంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. స్పెషల్ టెస్ట్‌ల రివ్యూల సమయంలో చర్చించిన అంశాలపై మినట్ పుస్తకంలో పొందుపర్చి విద్యార్థులను మరల ఆయా అంశాల్లో సన్నద్ధులుగా తీర్చిదిద్దనున్నారు.

అన్ని విద్యాసంస్థల్లో...

ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ స్పెషల్ టెస్ట్‌లను అమలుపరుస్తున్నారు. నాలుగు స్పెల్స్ పరీక్షలను పది పరీక్షలు రాసే ప్రతి విద్యార్థి రాసేలా సన్నద్ధం చేస్తున్నారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాల రూపకల్పనలో నిపుణులతో చర్చించి కఠినమైన ప్రశ్నలు పొందుపర్చారు. సులువైన ప్రశ్నలతో పాటు కఠినమైన సమాధానాలను ఎదుర్కోవాలనే ఉద్దేశ్యంతో ప్రశ్నాపత్రాల రూపకల్పన కమిటీకి శిక్షణ సైతం కల్పించారు. రెండు రోజుల పాటు కల్పించిన శిక్షణలో అన్నిస్థాయిల విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించేలా రూపొందించాలనే అంశాన్ని స్పష్టం చేశారు. డీఈఓ వాసంతి, డీసీఈబీ సెక్రటరీ కనపర్తి వెంకటేశ్వర్లు పరీక్షల నిర్వహణపై పర్యవేక్షణ చేస్తున్నారు.

మహిళా సంఘాల ద్వారా

ఉత్పత్తుల విక్రయ కేంద్రం

- తక్కువ ధరలకే పప్పులు, నిత్యవసర సరుకులు
- త్వరలో చేపల అమ్మకం, నిల్వ పచ్చళ్ల తయారీ
- కల్తీ రహిత సరుకుల తయారీ, విక్రయం
- డీఆర్‌డీఏ పీడీ వీ మురళీధర్‌రావు

ఖమ్మం సిటీ, జనవరి 2 : జిల్లాలోని స్వయం సహాయక సంఘాలలోని మహిళలను ఆర్థిక శక్తిగా తయారు చేసే విధంగా వివిధ పథకాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని, ఆ క్రమంలోనే స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్పత్తి చేసే వివిధ నిత్యవసర సరుకుల విక్రయకేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి వీ మురళీధర్‌రావు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఖమ్మంలోని సంక్షేమ భవన్‌లో గల పీడీ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్పత్తి దారుల సంఘాలను ప్రోత్సహించడంతో పాటు కల్తీలేని, నాణ్యమైన సరుకులను ప్రజలకు అందించడం లక్ష్యంగా ఈ ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. జాతీయ జీవనోపాధుల మిషన్‌లో భాగంగా జిల్లాలో కొన్ని సంఘాలను గుర్తించడం జరిగిందని, ఆ సంఘాలలోని సభ్యులు ఉత్పిత్తి చేసే పంటలకు మంచి మార్కెట్‌ను కల్పిస్తూ లాభాలను అర్జించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లాలోని వివిధ మహిళా సంఘాలు ఇప్పటికే కందులు, మినుములు, పెసర్లు, బొబ్బెర్లు లాంటి పంటలను పండిస్తున్నారని, ఈ పంటలు బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తే గిట్టుబాటు ధర తక్కువగా వస్తుందని, అదే ఆ పంటలను ప్రాసెసింగ్ చేసి కేజీల చొప్పున ప్యాకింగ్ తయారు చేసి ఈ విక్రయశాలలో అమ్మడం జరుగుతుందని, తద్వారా వినియోగదారులకు నాణ్యమైన సరుకును అందించడంతో పాటు మహిళ సంఘాల సభ్యులకు కొంత లాభం జరుగుతుందన్నారు. తాత్కాలికంగా డీఆర్‌డీఏ ఆవరణలో విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వీరిని త్వరలోనే ఖమ్మం నగరంలో జన సమూహ ప్రాంతంలో దాదాపు 12-15 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సేంద్రీయ పద్ధతుల్లో ఉత్పత్తిచేసిన పంటలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుతం ప్రారంభించిన విక్రయ కేంద్రంలో పెసర పప్పు, మినుపప్పు, బొబ్బెర పప్పు, గోంగూర, మామిడికాయ పచ్చళ్లు, కారం పొడి, పండుమిర్చి పచ్చడి అందుబాటులో ఉన్నాయన్నారు. వీటితో పాటు ఖమ్మంరూరల్ మండలం ఎం వెంకటాయపాలెంలో తయారుచేస్తున్న మెమోంటోలు కూడా అందుబాటులో ఉంచామన్నారు. త్వరలో వెదురు అల్లికలు, పూల సెజ్జాలు, హ్యాండ్‌లూమ్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నేలకొండపల్లి మండలంలోని కోరట్ల గూడెం గ్రామంలో మహిళ సంఘాలు తయారుచేస్తున్న బనియన్లు, లోదుస్తులు అందుబాటులో ఉంచామన్నారు. భవిష్యత్‌లో చేపల ఉత్పత్తి సంఘాలచే చర్చించి మహిళచే చేపల అమ్మకం, చేపల పచ్చడి తయారీ చేయబోతున్నామన్నారు. అదేవిధంగా పసుపు, కారం, బియ్యం తిరుబంఢారాలు కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. మండలస్థాయిలో ఐకేపీ, సీసీలు, ఏపీఎంలు మహిళలను ప్రోత్సహిస్తారని తెలిపారు. ప్రజలు, నగరవాసులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బహిరంగ మార్కెట్‌లో ధరల కంటే ఈ విక్రయశాలలో అతి తక్కువ ధరకు లభిస్తాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డీపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మురళీధర్‌రావు



డీఆర్‌డీఏలో ప్రారంభించిన విక్రయ కేంద్రం

అరుణ్‌సాగర్ ఆశయాలు నెరవేర్చాలి

ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్



విద్యార్థులతో ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 2 : స్వర్గీయ సీనియర్ జర్నలిస్టు అరుణ్‌సాగర్ ఆశయాలను నెరవేర్చాలని ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ తెలిపారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అరుణ్‌సాగర్ జయంతిని స్థానిక బాలవెలుగు పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌లాల్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అనాథ పిల్లల మధ్య ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎమ్మెల్యే స్వీట్లు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌లాల్ మాట్లాడుతూ.. జర్నలిజంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఒక ప్రత్యేకతను తెచ్చిపెట్టిన అరుణ్‌సాగర్ లేని మరణం తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, అధ్యక్షులు బుచ్చి రామారావు, పుండ్రు శ్యామ్‌బాబు, మాదినేని సునీత, ఏపూరి రాజారావు, కొల్లి బేబి, నంబూరి మధు, వనమా విశ్వేశ్వరరావు, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, తన్నీరు నాగేశ్వరరావు, తాతా నిర్మల, ఆదూరి ప్రేమ్‌కుమార్, పులి కృష్ణార్జున్‌రావు, కొత్తా వెంకటేశ్వరరావు, ముత్యాల నాగేశ్వరరావు, రఫీ, గద్వాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దోనేపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

వైరా రూరల్, జనవరి 2 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దోనేపూడి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం గండగలపాడులో గల ప్రేమజ్యోతి యోహాన్ చర్చిలో దోనేపూడి సురేందర్ చేతుల మీదుగా పేద వృద్ధులకు, వికలాంగులకు చీరల పంపిణీ చేశారు. గతంలో కూడా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ట్రస్ట్ చైర్మన్ సురేందర్ తెలిపారు. పేదలకు దుస్తులు పంపిణీ చేసిన సురేందర్ దంపతులను ఫాస్టర్ యేసుదాసు అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ పాషా, షేక్ ఘని, పూర్ణకంటి రామారావు, కొమ్ము ఆయేష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పమాలధారుల పడిపూజ

కారేపల్లి రూరల్, జనవరి 2 : మండలపరిధిలోని పాటిమీదిగుంపులో మంగళవారం అయ్యప్పమాలధారుల పడిపూజా కార్యక్రమాన్ని బాజుమల్లాయిగూడెం సర్పంచ్ గుగులోత్ సుజాత ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప మాలధారులు అయ్యప్పస్వామి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. సర్పంచ్ కుటుంబం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, ఏపీఎం హరినారాయణ, సంతోష్ పాల్గొన్నారు.

శ్వాసకోశ వాధులపై సిబ్బందికి అవగాహన

కారేపల్లి : మహిళలు కాపర్‌టీ అమర్చుకోవటం వల్ల బహుళప్రయోజనాలను పొందవచ్చునని మండల వైద్యాధికారి నెల్లూరి చందన అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం శ్వాసకోశ వ్యాధుల నివారణపై హెల్త్ సిబ్బంది, ఆశాకార్యకర్తలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాన్పు, కాన్పుకు మధ్య ఎడం కోరుకునే వారికి ఇదో సదవకాశమన్నారు. అదేవిధంగా అప్పుడే సంతానం వద్దనుకున్నవారు కూడా ఈ కాపర్‌టీను ధరించటం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. వివిధ కారణాల వల్ల కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించుకోని వారు కూడా కాపర్‌టీను వాడుకోవచ్చన్నారు. గర్భనిరోధక మాత్రల కంటే కాపర్‌టీలు చాలా శ్రేయస్కరమన్నారు. అనంతరం మండల వైద్యాధికారి యాసా హన్మంతరావు మాట్లాడుతూ.. గర్భిణులు ప్రభుత్వాసుపత్రులలోనే ప్రసవాలు జరుపుకునే బాధ్యత ఆశాలదేనన్నారు. ఈనెల 4వతేదీన పీహెచ్‌సీలో కు.ని శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కామేపల్లి : టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కె.కుమార్‌స్వామి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు వి.శ్యామ్‌సుందర్, వి.రవికుమార్, బి.వెంకటేశ్వర్లు, ప్రమీల, బి.కోటేశ్వరరావు, వై.నాగేశ్వరావు, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 2 : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంగళవారం వైరాలో టీఆర్‌ఎస్ నాయకులు బొర్రా రాజశేఖర్ చేతుల మీదుగా బాధితుల బంధువులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ.. వైరా పట్టణానికి చెందిన వజినేపల్లి లక్ష్మీసాత్విక్ తన వైద్య పరీక్షల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకున్నారని, దీంతో రూ.58వేలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన డబ్బులకు సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సూతకాని జైపాల్, ఎంపీటీసీ ముళ్ళపాటి సీతారాములు, నాయకులు కొప్పురావూరి వెంకటక్రిష్ణ, మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, పోలూరి సైదులు, రవి, రేచర్ల సత్యం, మోదుగు లక్ష్మయ్య, మచ్చా రామారావు, జాలాది రామక్రిష్ణ, వేమిరెడ్డి వెంకటకోటారెడ్డి, తుమ్మల చిన్ని, తాళ్ళూరి కొండయ్య, మర్సకట్ల రవి, నాళ్ళ రమేష్, అంబటిపూడి మురళి, వాసు, కోటయ్య, రఘు, క్రిష్ణ పాల్గొన్నారు.



సహాయ నిధి చెక్కును అందజేస్తున్న రాజశేఖర్

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

కామేపల్లి, జనవరి 2 : ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని తహసీల్దార్ టి.వేణుగోపాల్, ఎంపీడీవో పి.విజయ, ఎంఈవో పి.ప్రసాదరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించేందుకు వారు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన వర్కర్లు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, వర్కర్లు ఐక్యంగా కలిసి, మెలసి విధులు నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా హరినాయక్, నయాబ్ తహసీల్దార్ కె.నరసింహారావు, గిరిదావర్ వి.వెంకన్న, ప్రధానోపాధ్యాయురాలు జాన్సీలక్ష్మీబాయి, ఉపాధ్యాయురాలు రేవతి, వీఆర్‌వో సీహెచ్.నాగేశ్వరావు, వీఆర్ఏలు కె.శ్రీనివాస్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.



వర్కర్లకు సూచనలు చేస్తున్న అధికారులు

వ్యక్తిలోని శక్తిని వెలికి తీసేదే యోగా

డీఎంఅండ్‌హెచ్‌వో ఎ.కొండలరావు

కొణిజర్ల : తనను తాను అర్థం చేసుకొని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగే విధంగా ఓ వ్యక్తి మహోశక్తిగా మారేందుకు దోహదపడే శాస్త్రమే యోగా శాస్త్రమని డీఎంఅండ్‌హెచ్‌వో ఎ.కొండలరావు, యోగా గురుజీ ప్రేమ్‌నిరంతర్ మల్లేష్ అన్నారు. సకారాత్మ ఫౌండేషన్ సంకల్ప సమాధి యోగ(ఎస్‌ఎస్‌వై) ఆధ్వర్యంలో కొణిజర్ల శ్రీరామకళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న యోగా తరగతుల్లో భాగంగా సోమవారం రాత్రి నిర్వహించిన ఫ్యామిలీడే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డీఎంఅండ్‌హెచ్‌వో కొండలరావుతో పాటు, గురుజీ ప్రేమ్‌నిరంతర్‌మల్లేష్ మాట్లాడారు. తాము 1998లో యోగా తరగతులకు హాజరయ్యామని తెలిపారు. యోగా తరగతులు కుల, మత, వర్గ వర్ణాలకు అతీతమైనవని, మనిషి దయనందిన, సంసార, వైవాహిక జీవితంలో సమాజం, కుటుంబం పట్ల బాధ్యతలు తెలియజేస్తుందన్నారు. ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు పాలేరు కాలువలో పడిపోయిన నలుగురు వ్యక్తులు సహసోపేతంగా కాపాడిన బత్తుల నాగార్జును డీఎంఅండ్‌హెచ్‌వో కొండలరావు, గురుజీ ప్రేమ్‌నిరంతరం మల్లేష్, ఎస్ఎస్‌వై సభ్యులు ఘనంగా సన్మానించారు. 2017 సంవత్సరానికి సంబంధించి వీరుడని ప్రశంసించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సూరంపల్లి రామారావు, కొప్పుల కృష్ణయ్య, దొండపాటి రమేష్, యర్రాబాబు, ఎస్ఎస్‌వై సూరిబాబు, వెంకటరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, ఏలూరి వెంకటేశ్వరరావు, రాయల నాగయ్య, కొప్పుల ప్రశాంత్, రామారావు, సోమయ్య, ఉన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

కామేపల్లి రూరల్ : క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా భావించిన్నప్పుడే క్రీడకారులు రాణించ గలుగుతారని టీఆర్‌ఎస్ మండల నాయకుడు, కొమ్మినేపల్లి ఎంపీటీసీ ధనియాకుల హనుమంతరావు పేర్కొన్నారు. మంగళవారం పండితాపురం గ్రామం కొత్త కాలనీ సెంటర్‌లో కామేపల్లి, ఏన్కూర్ మండలస్థాయి షటిల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఆటలో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడలలో గెలిచిన వారికి బాధ్యత పెరుగుతుందని, ఓటమి చెందిన వారికి పట్టుదల పెరుగుతుందన్నారు. నేటి యువత మొబైల్ ఫోన్లకు ఆకర్షితులై సాంప్రదాయ క్రీడలను విస్మరిస్తున్నారని, ఈ కారణంగా శారీరకంగా బలహీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడా గణేష్, బానోత్ బీముడు, రాయల నాగశంకర్, గుగులోత్ నగేష్, వీరభద్రం, వెంకన్న ఉన్నారు.

నాచారంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

ఏన్కూరు, జనవరి 2 : మండల పరిధిలోని గంగుల నాచారంలో పెద్దమ్మతల్లి గణేష్ యూత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఈ నెల 4వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు యూత్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.18,116, రెండవ బహుమతి రూ.15,116, మూడవ బహుమతి రూ.12,116, నాల్గవ బహుమతి రూ.10,116, ఐదవ బహుమతి రూ.8,116, ఆరవ బహుమతి 6,116, ఏడవ బహుమతి రూ.4,116తో పాటు షీల్డ్‌ను కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఎంట్రీ ఫీజుగా రూ.400 చెల్లించాల్సి ఉంటుంది. తుది నిర్ణయం పీఈటీ, కమిటీ వారిదేనని, వివరాలకు 8978755313, 9701705610, 9701409942, 8008531656 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ఏన్కూరు, జనవరి 2 : మండల పరిధిలోని గార్లొడ్డు, ఏన్కూరు గ్రామాల్లో పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ కోసం వ్యాధినిరోధక టీకాలు వేయడం జరుగుతుందని డాక్టర్ నాగులు ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 29 నుంచి ఈ నెల 13వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నాగులు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మూగజీవాలకు టీకాలు వేయించుకోవాలని తెలిపారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి

ఏన్కూరు, జనవరి 2 : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఎన్ఆర్ఐ జే.అప్పారావు అన్నారు. తిమ్మారావుపేట హైస్కూల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... పాఠశాల స్థాయిలో విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదివితే విజయం వరిస్తుందని అన్నారు. కష్టపడితే ఫలితం సాధించవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని, దేశ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తొమ్మిదవ తరగతి విద్యార్థిని చింతల పావనికి రూ.పది వేల నగదు పురస్కారాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు మోత్కూరి వెంకటేశ్వర్‌రావు, జనార్దన్, సిరిపురపు రామారావు, రామకృష్ణ, హరిబాబు, ఉపాధ్యాయుడు వేణు పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థుల అల్పాహారం కోసం సిరిపురపు రామారావు రూ.5 వేల నగదును అందజేయనున్నట్లు ప్రకటించారు.

రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మదన్‌లాల్



రామారావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

వైరా రూరల్, జనవరి 2 : వైరాలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మాదం రామారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఇందిరమ్మ కాలనీకి వెళ్ళి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వర్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, షేక్ సొందు, తన్నీరు నాగేశ్వర్‌రావు, మాదినేని సునీత, తన్నీరు జ్యోతి, తాతా నిర్మల, మాదినేని ప్రసాద్, గుజ్జర్లపూడి దేవరాజు, సూర్యదేవర శ్రీధర్, పర్సా వెంకటగౌడ్, మండెపూడి సత్యనారాయణ, డాక్టర్ కోటయ్య, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పూర్ణకంటి రామారావు ఉన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో దుబ్బ తండా ముందంజ

కారేపల్లి, జనవరి 2 : మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడంలో దుబ్బతండా పంచాయతీ మండలంలోనే ముందంజలో ఉందని స్థానిక సర్పంచ్ ఆంగోత్ మత్రూనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్మాణాలు పూర్తిచేసిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ 227మరుగుదొడ్లు మంజూరు కాగా మొత్తం పూర్తైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.డీ.గఫార్, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్, సోనా తదితరులు పాల్గొన్నారు.

Find the value of 13_{c_r}?



10th Class MATHS SPECIAL

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots \ldots nc_r x^{x-2} \cdot a^2 + \cdots . + n_{c_n}a^2$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r} x^{n-r} a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots (r+1)x^r + \ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)^{\frac{p}{q}} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!} \ldots \frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.\infty$

(iv) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots. + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22 $_{cr}$ is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13 $_{cr}$

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $n_{c_{\frac{n}{2}}}$]

i.e., 22 c = 22$_{cr}$

$\frac{22^{11}}{2_1}$

22 c$_{11}$ = 22 $_{cr}$

$[n_{c_r} = n_{c_s}$ then $[r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1 \times 1} = 78$

Value of $13_{c_{11}}$ = 78

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4 \times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

∴ $\left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots. + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots. + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots + C_n2^n$

∴ $C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots..+a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots..+a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots..+a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots..+a_{2n} \ldots\ldots\ldots..(2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots..+a_{2n} \ldots\ldots\ldots(3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots. + a_{2n})$

∴ $a_0 + a_2 + \cdots. + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2 \cdot {}^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503} \cdot 2$

$= (17-1)^n \cdot 2$ where n = 503

$= ({}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1}\,17\text{-}1) . 2$

$= 2[{}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1}\,17)\text{-}2$

$= 17[2({}^nC_0 \cdot 17^{n-1} - {}^nC_1\,17^{n-2} \ldots.. + {}^nC_{n-1}\,17)]\text{ -}2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of $(2r+4)^{th}$ term 21 C_{2r} + 3.Now the coefficient of $(3r+4)^{th}$ term 21 C_{3r} +3 given coefficient are casual

→ ${}^{21}C_{22}$ = 21 C_{3r} + 3

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^5} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots.$ .... ∞

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \rightarrow x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots(1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1 - \frac{2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\rightarrow 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\rightarrow 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\rightarrow 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \rightarrow x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\rightarrow (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \rightarrow 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\rightarrow x^2 + 2x = \frac{5}{3} - 1 \rightarrow x^2 + 2x = \frac{2}{3}$

$\rightarrow 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\rightarrow x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-D}{q}}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_r+1}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2nd and 4th terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\,a^{n-r}x^x$

2nd term = $T_2 = T_{1+1} = {}^nC_1\,a^{(n-1)}x^x = 240$ ....(1)

3rd term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$ ....(2)

4th term = $T_4 = T_{3\text{-}1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \rightarrow \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\rightarrow \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\rightarrow \frac{x}{a} = \frac{6}{n-1} \ldots.(iv).\ \frac{{}^nC_r}{{}^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots(v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

From (iv) $\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots(vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of rth , (r+1)th and (r+2)rd term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(n-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

17. **సర్కారియా కమిషన్**

✔ కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. **ఆర్థిక సంఘం**

✔ 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. **అంతర్రాష్ట్ర మండలి**

✔ నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వాయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. **నీతి ఆయోగం**

✔ ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback... vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



కేంద్రప్రభుత్వం

1. **ప్రధాన మంత్రి నియామకం**

✔ లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. **కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?**

✔ కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.

1) క్యాబినెట్ మంత్రులు
2) డిప్యూటీ మంత్రులు
3) స్టేట్ మంత్రులు

3. **మంత్రమండలి అర్హతలు**

✔ మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..

1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. **సమష్టి బాధ్యత అంటే ఏమిటి?**

✔ పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. **కోరం అంటే?**

✔ సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. **సమావేశాలు**

✔ పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.

1) ఫిబ్రవరి-మార్చి - బడ్జెట్ సమావేశాలు
2) నవంబర్-డిసెంబర్ - శీతాకాల సమావేశాలు
3) జూలై-ఆగస్టు - వర్షాకాల సమావేశాలు

7. **స్పీకర్**

✔ స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. **రాజ్యసభ నిర్మాణం**

✔ నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. **లోక్‌సభ నిర్మాణం**

✔ ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. **లోక్‌సభ సభ్యుల అర్హతలు**

✔ లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.

1) భారత పౌరుడై ఉండాలి.
2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. **రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?**

1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.



2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. **సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?**

✔ సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..

1) భారత పౌరుడై ఉండాలి.
2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. **కోర్ట్ ఆఫ్ రికార్డ్**

✔ దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. **న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?**

✔ న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. **హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు**

✔ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.

1) భారత పౌరుడై ఉండాలి.
2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. **హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?**

1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. **హైకోర్టు**

✔ రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. **గవర్నర్ నియామకం గురించి రాయండి?**

✔ రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. **గవర్నర్ వివేచణాధికారాలు?**

1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
3) శాసనసభను రద్దుచేయడం
4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. **రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ**

✔ రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.

1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. **గవర్నర్ శాసననిర్మాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.**

1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. **ముఖ్యమంత్రి**

✔ రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. **రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?**

1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
3) రాష్ట్రమంత్రులు

7. **విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?**

✔ విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్టంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. **విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?**

✔ విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.

1) భారత పౌరుడై ఉండాలి.
2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. **శాసనసభ స్పీకర్**

✔ శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. **శాసనమండలి/విధాన పరిషత్తు**

✔ విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. **విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?**

1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. **విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?**

1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
4) 1/12వ వంతు పట్టభద్రులు
5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. **కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?**

✔ జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. **రాష్ట్ర జాబితా**

✔ ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.

ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. **ఉమ్మడి జాబితా**

✔ ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.

ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. **అవశిష్ట అంశాలు**

✔ అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.

ఉదా: అంతరిక్ష యానం.

కేసీఆర్ సేవాదళ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ







కల్లూరు: శాంతినగర్‌లో చర్చిలో దుస్తులు పంపిణీ చేస్తున్న కాటేపల్లి రజని, తల్లాడ: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి, దుప్పట్లు అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి, నమస్తే తెలంగాణ/కల్లూరు/తల్లాడ, జనవరి 2: కేసీఆర్ సేవాదళ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో పేద మహిళలకు టీఆర్ఎస్ నాయకులు, నాల్గో వార్డు కౌన్సిలర్ షేక్ రజియా, రఫీ దంపతులు దుప్పట్లు, పండ్లను కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గ్రాండ్ మౌలాలీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పేదలకు తమ వంతు సహాయంగా దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో హనుమాన్‌నగర్‌కు చెందిన మహిళలు పాల్గొన్నారు.



సత్తుపల్లి: దుప్పట్లు అందజేస్తున్న గ్రాండ్ మౌలాలీ, రజియా, రఫీ

కాటేపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో...

కల్లూరు: నూతన సంవత్సరం పర్వదినం సందర్భంగా కాటేపల్లి నర్సింహారావు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా నిర్వహకులు కాటేపల్లి రజని వృద్ధులు,వితంతువులు, వికలాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం శాంతినగర్ క్రీస్తు సంఘం చర్చిలో ఫాస్టర్ సంజీవరావు నిర్వహిస్తున్న చర్చిలో ట్రస్టు నిర్వహకులు కాటేపల్లి రజని 25 మందికి చీరెలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తన తండ్రి కాటేపల్లి నర్సింహారావు జ్ఞాపకార్థం ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి ఏడాది ఈ ట్రస్టు ద్వారా నిరుపేదలకు సహాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ప్రసన్నలక్ష్మీ, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

తల్లాడ: మండలంలోని గొల్లగూడెం, కిష్టాపురం గ్రామాల్లో నూతన సంవత్సరం సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు నారపోగు వెంకట్, దుండేటి కేశవ రెడ్డిల ఆధ్వర్యంలో పేదలకు మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు. ప్రజాసంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో విసినేపల్లి అశోక్, ప్రేమానందం, శ్రీను, ప్రసాద్, సింహాద్రి, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మండలపరిషత్ కార్యాలయంలో...

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి కేక్ కట్ చేసి ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మంచి విజయాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ సుందర్ రెడ్డి, ఏపీవో కోటయ్య, ఏపీఎం శ్రీను, సూపరింటెండెంట్ వెంకటనర్సమ్మ, యూడీసీ కృష్ణలు ఉన్నారు.

ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో..

తల్లాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ చెక్‌పోస్టు కార్యాలయం వద్ద సోమవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుడిపల్లి నారాయణ, తాళ్ళూరి దర్గయ్యలు కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విలేకరులు ఎండీ.బహుదూర్, కోసూరి యాలాద్రి, వాడవల్లి నాగేశ్వరరావు, మహమ్మద్ ముస్తాఫా, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏరుగట్లలో మాజీ మంత్రి జలగం పర్యటన



పెనుబల్లి, జనవరి 2: మండలంలోని ఏరుగట్లలో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు మంగళవారం పర్యటించారు. జలగం వస్తున్నారని తెలియడంతో గ్రామానికి చెందిన లక్కినేని జోగారావు, వినీల్‌కుమార్‌లు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గ్రామస్తుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో గ్రామంలో ఆయనకున్న అనుభవాలను నెమరవేసుకున్నారు. లక్కినేని జోగారావు, వినీల్‌లు జలగం ప్రసాదరావుకు తమ సమస్యలను విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు సోమరాజు సీతారామారావు, దొంతు మాధవ, రాజు, రాజాలు, హైమాలు, ములుగుమాటి రవి, వెంకన్న పాల్గొన్నారు.

ఏరుగట్లలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్



పెనుబల్లి, జనవరి 2: మండలంలోని ఏరుగట్లలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి టీఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు ఎస్కే రీముల్లా, సర్పంచ్ సగ్గుర్తి కృష్ణయ్య, ఎంపీటీసీ పద్దం కృష్ణకుమారిలు మంగళవారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతంలోని రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించిందని, దీనితో గ్రామంలోని రోడ్ల నిర్మాణం చేపడుతుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు పేదప్రజలకు అందేలా కృషి చేయడమే కేసీఆర్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నేతి లక్ష్మీనారాయణ, వణుకూరు భద్రారెడ్డి, బూసి కృష్ణారావు, సాధు గోపులు, మహంకాళి మురళి, పద్దం గుట్టప్ప, మోదుగు గోపులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన మట్టా



సత్తుపల్లి, నమస్తే తెలంగాణ, జనవరి 2: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన క్షతగాత్రులను మంగళవారం జిల్లా దిశ కమిటీ సభ్యులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పరామర్శించారు. రోజువారీ కూలీ పనులు చేసుకునే వీరు రోడ్డు ప్రమాదంలో గాయపడిన మూలంగా వారి రోజువారీ పరిస్థితి ఇబ్బందికరంగా మారినట్లు తెలుసుకున్న ఆయన రూ.15వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలతో, ప్రస్తుతం వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. బీమా సౌకర్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మలిరెడ్డి మురళీరెడ్డి, చిన్నస్వామి, గొర్ల రామచంద్రారెడ్డి తదితరులున్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ శిబిరం



కల్లూరు: మండలంలోని చెన్నూరులో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మం గళవారం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల శీతకాలం శిబిరాన్ని చెన్నూరు గ్రామసర్పంచ్ లక్ష్మీకాంతమ్మ ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రి న్సిపాల్ కుతుంబాక శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవలో భాగంగా గ్రామస్థాయి కార్యక్రమాలు చేయాలని సూచించారు. వారం రోజుల పాటు గ్రామంలో ఈ శిబిరం ఉంటుంద న్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు ఎస్కే.అత్తాహర్ అలీ, అధ్యాపకులు వీరభద్రం, కిరణ్, రాము, వరలక్ష్మీ, జ్యోతి, కుసుమ, వసంత, గ్రామ పెద్దలు పాలెపు రామారావు, పాఠశాల హెచ్ఎం జీ.కృష్ణయ్య పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వేంసూరు: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, ప్యాకెట్ బుక్, స్టిక్కర్స్‌ను సోమవారం ఎంఈఓ చలంచర్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కొరకు పనిచేసే నిబద్ధతతో కూడిన ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ అని అన్నారు. ఉపాధ్యాయులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు జీఎస్ఆర్.రమేష్, బీ.ఈశ్వరచారి, బాధ్యులు జీ.చంద్రశేఖర్, వీ.నాగేశ్వరరావు, జడ్. భాస్కర్, యాకూబ్ అలీ, సుజాత, నాగలక్ష్మీ, గోపాలస్వామి, కృష్ణారావు, పుల్లారావు, సత్యనారాయణ రెడ్డి, రామశేషు పాల్గొన్నారు.

మెట్టాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న ఆలయకమిటీ నిర్వహకులు

సత్తుపల్లి టౌన్: పట్టణ శివార్లలోని మెట్టాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆకుపూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ బాధ్యులు మల్లూరి అంకంరాజు మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా ఆలయానికి మల్లూరి సుబ్బరావు, నాగకుమారి దంపతులు రూ.35వేల విలువ చేసే వంట సామగ్రిని వితరణగా అందించామన్నారు. ఆలయంలో ప్రతి మంగళవారం అన్నదానం చేస్తామన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాధురి మధు, అల్లాడి రాము, దేశిరెడ్డి కేశవరెడ్డి, చీపు సురేష్, కాల్నేని కాంతారావు, భయ్యా రామారావు, మల్లూరు సాయి, శ్రీను, బండారు ఉమమహేశ్వరరావు పాల్గొన్నారు.

'ఆశ్రిత'కు అందరం చేయూతనిద్దాం: మట్టా

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 2: ఆశ్రిత ఆనాథ శరణాలయానికి అందరం కలిసి చేయూతనిద్దామని దిశ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం వీఎం బంజరుకు చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యజమాన్యం అందించిన ఒక క్వింటా బియ్యం, కాస్మొటిక్స్, పండ్లు, దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం దయానంద్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆనాథ శరణాలయాన్ని నడిపించిన చారి లేని లోటు తీర్చలేనిదని, ఆ లోటును పిల్లలకు కన్పించకుండా ప్రతి ఒక్కరూ ఆశ్రితకు చేయూతనివ్వాలన్నారు. ప్రిన్సిపాల్ రెంటాల నాగభూషణం మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఒక మంచి కార్యక్రమం చేయాలనే ఉద్దేశ్యంతో నర్సరీ నుంచి 10వతరగతి వరకు 240 మంది పిల్లలు వారికి తోచిన సహకారం అందించారని, వారు అందించిన సహాయంతో ఆశ్రమానికి సరుకులు, బియ్యం అందించినట్లు తెలిపారు. ఈ విధంగా చేయడం వల్ల విద్యార్థుల్లో సహాయం చేసే లక్షణాలు అలవర్చుకుంటారన్నారు.



సరుకులు అందిస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బాధ్యులు

ఆశ్రిత ఆనాథ శరణాలయం చిన్నారులచే కేక్‌ను కట్ చేయించి నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్నారావు, సుధీర్, తిరుమలరావు, కృష్ణ, రమాదేవి, మౌనిక, షర్మిల, షఖీలా, రమాదేవి, మస్తాన్‌బీ, స్వరూప, మల్లిరెడ్డి మురళీరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

పెనుబల్లి, జనవరి 2: విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని కస్తూర్బా పాఠశాల స్పెషలాఫీసర్ వనజారాణి అన్నారు. మంగళవారం కస్తూర్బా పాఠశాలలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు ప్రభుత్వం మెనూ మార్పులు చేయడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నూతనంగా ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల కోసం మెనూ మార్పులు చేయడం, కేసీఆర్ కాస్మొటిక్స్ బ్యాగులు అందించడం, విద్యార్థులకు మంచినీటి కొరత లేకుండా ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను వినూత్న రీతిలో ఏర్పాటు చేసిందన్నారు. చదివితే ప్రభుత్వ పాఠశాలల్లో, ఆశ్రమాల్లోనే చదవాలనే నమ్మకాన్ని విద్యార్థినిల తల్లిదండ్రులకు భరోసా కలిగేలా విద్య అభివృద్ధిపై దృష్టి సారించడం హర్షించదగ్గ విషయమన్నారు. నెలలో ఒకట్రెండు ఆదివారాల్లో బగార అన్నంతో కూడిన చికెన్ భోజనం, మూడు, నాలుగు ఆదివారాల్లో భగారాతో కూడిన మటన్ భోజనం, నెల మొత్తం మీద ఆదివారాలు మినహా ప్రతి రోజు నెయ్యితో చక్కటి భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. మెనూ మార్పు పట్ల విద్యార్థులు ఆనందంగా ఉన్నారని, విద్యార్థినుల తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



ఆర్ఓ ప్లాంట్ పనితీరును పరిశీలిస్తున్న హెచ్ఓ వనజారాణి

అద్భుతం.. ఆదర్శం..

- డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన..
- నెలవారీ ప్రీస్కూల్ కిట్..
- పౌష్టికాహారం..
- తల్లి ఒడిని మరిపించే లాలన
- గోడలపై పెయింటింగ్‌లు, పోస్టర్ల ద్వారా చిన్నారులకు తర్ఫీదు

నాగవరప్పాడు అంగన్‌వాడీ-2 కేంద్రం



విద్యార్థుల ప్రగతిని తెలిపే నెలవారీ ప్రీస్కూల్ కిట్




నాగవరపాడు అంగన్‌వాడీ కేంద్రం-2, భోజనం చేస్తున్న చిన్నారులు...

మధిరరూరల్ : ఆరోగ్యమే మహాభాగ్యం.. ఇది నిజం. మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. మేము సైతం బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములంటూ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు తమవంతు కృషిచేస్తామంటూ ఈ అంగన్‌వాడీకేంద్రం సిబ్బంది, సూపర్‌వైజర్ రుజువు చేస్తున్నారు. తమ అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన ఆహారాన్ని తమ కేంద్ర ప్రాంగణంలోనే స్వయంగా సేంద్రియ పద్ధతుల్లో ఆకుకూరలు, కూరగాయలు సాగు చేస్తున్నారు. ఇంకా విద్యాబోధన విషయానికి వస్తే ఇప్పటి వరకు మధిర ప్రాజెక్టు పరిధిలోనే కాదు.. జిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా ఇక్కడ ఎల్ఈడీ టీవీ ద్వారా డిజిటల్ విద్యాబోధన చేయడంతో పాటు, గోడలపై పెయింటింగ్, పోస్టర్ల ద్వారా చిన్నారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం, గుడ్డు, పాలు, పోషకాహారంతో కూడిన భోజనం... మరోపక్క నాణ్యమైన డిజిటల్ విద్యను అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యను బలోపేతం చేసేందుకు చేపట్టిన చర్యలు సఫలీకృతమయ్యే దిశగా ఈ కేంద్రం ముందుకు అడుగులు వేస్తుంది. మధిర ప్రాజెక్టు సెక్టార్ సూపర్‌వైజర్ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు తన సొంత డబ్బులు లక్ష రూపాయలు వెచ్చించి ఈ కేంద్రంలో ఇంటీరియర్ డిజైన్ ఏర్పాటు చేశారు. ఇది మండల పరిధిలోని నాగవరప్పాడు గ్రామంలోని అంగన్‌వాడీ- 2 కేంద్రం పనితీరు.

డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన...

ఈ కేంద్రంలో డిజిటల్ విద్యను అందించేందుకు టీచర్, సెక్టార్ సూపర్‌వైజర్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ వితరణతో ఎల్ఈడీ టీవీని ఏర్పాటుచేశారు. చిన్నారులకు సులభంగా అర్థమయ్యేరీతిలో కథలు, పాటలు, తెలుగు, ఆంగ్ల అక్షరమాల, గణిత తదితర విద్యాబోధనను అందిస్తున్నారు. చిన్నారులను ఆకర్షించే విధంగా గోడలపై తెలుగు, ఇంగ్లిష్ అక్షరమాల, గణితం అంకెలు, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, జంతువులు, బొమ్మలతో కూడిన పెయింటింగ్‌లతో పాటు, చార్టులను ఏర్పాటుచేసి వారి మేథాశక్తిని పెంచేందుకు కృషిచేస్తున్నారు. ఈకేంద్రంలో చిన్నారులు చెప్పే సమాధానాలు చూసి ప్రతిఒక్కరూ ఆశ్చర్యపోవాల్సిందే.

సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగు...

అంగన్‌వాడీ కేంద్రంలోని ఆవరణలోనే సేంద్రియ పద్ధతిలో ఆకుకూరలు, కూరగాయల సాగుచేస్తున్నారు. పండించిన ఆకుకూరలు, కూరగాయాలతో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని వండి చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అందిస్తున్నారు. సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు కంపోస్టుఫిట్‌ను సైతం ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాకుండా చిన్నారులు తాగేందుకు ప్యూరిఫైడ్ వాటర్‌ను సైతం అందిస్తున్నారు.

ప్రీస్కూల్ ప్రొఫైల్ బ్యాగ్స్...


ప్రతి విద్యార్థికి సంబంధించిన వ్యక్తిగత బ్యాగులు ఉంచి విద్యార్థులు తాము నేర్చుకున్న పాఠ్యాంశాలను రాతపుస్తకాలు, డ్రాయింగ్, వారు నేర్చుకున్న తెలుగు కథ, వారు చెప్పే కథలకు సంబంధించిన బండాగారాన్ని భద్రపరిచేందుకు వ్యక్తిగత బ్యాగును ఏర్పాటు చేశారు.

నెలవారీ ప్రీస్కూల్ కిట్...

ప్రతి విద్యార్థి నేర్చుకున్న పాఠ్యాంశాలు, కథలు, సామెతలు, తెలుగు, ఇంగ్లిష్, గణితం, జనరల్ నాలెడ్జ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి, గవర్నర్ వంటి వివిధ పదవులు చేస్తున్న వారి పేర్లు, నెలవారి నివేదికను తయారు చేసి వారి తెలివితేటలను అంచనా వేసేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

గోడలపై చిత్రాల రూపంలో...

ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు, ఇందిర అమృతహస్తం, ఆరోగ్యలక్ష్మి పథకం మెనూ, సమీకృత శిశు అభివృద్ధి సేవలు, టీకాలు, క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోండి-పండంటి బిడ్డకు జన్మనివ్వండి వంటి వివరాలను గోడలపై పెయింటింగ్‌తో లిఖించడంతో పాటు, పోస్టర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులకు, గర్భిణులకు, ప్రజలకు వివరిస్తున్నారు.



చిన్నారులకు వివరించడానికి గోడలపై ఏర్పాటు చేసిన పోస్టర్లు...


కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆట వస్తువులతో ఆడుకుంటున్న చిన్నారులు..

మోడల్ అంగన్‌వాడీ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం...



నా సెక్టార్‌లో ఉన్న 20 కేంద్రాల్లో 10కేంద్రాలను మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ధ్యేయం. అందుకే విశాలమైన ప్రాంగణంలో ఉన్న నాగవరప్పాడు-2 అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంచుకున్నా. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు, నాణ్యమైన విద్యాబోధనకు డిజిటల్ విద్య ఎంతో దోహదపడుతుంది. సేంద్రియ పద్ధతుల్లో కేంద్రానికి అవసరమైన ఆకుకూరలు, కూరగాయలు సాగుచేసి వీటితో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం. -వై.శశిశర్మిలాదేవి, సూపర్‌వైజర్

ఈ వృత్తిలో కొనసాగడం వరం...



అంగన్‌వాడీ టీచర్‌గా వృత్తిలో కొనసాగడం వరంగా భావిస్తున్నా. చిన్నారులకు విద్యాబోధనతో పాటుగా గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ వారికి సేవలు అందించడం ఆనందంగా ఉంది. ఉన్న ఊరిలోనే ఉద్యోగం చేస్తూ తమ గ్రామంలోని చిన్నారులకు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తున్నాం. అంగన్‌వాడీ టీచర్లకు జీతాలు పెంచి ప్రోత్సహించి మాకంటూ ఒక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దే. కేసీఆర్‌కు రుణపడి ఉంటాం. -తెల్లమేకల సరిత, అంగన్‌వాడీ టీచర్

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య



ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా అంగన్‌వాడీ కేంద్రంలో నాణ్యమైన విద్య అందుతుంది. ఈ కేంద్రంలో డిజిటల్ పద్ధతిలో విద్యను అందించడంతో పాటు, వాల్‌పోస్టర్లు, గోడలపై చిత్రాల ద్వారా పిల్లలు త్వరితగతిన అర్థం చేసుకుంటున్నారు. చిన్నారుల్లో సృజనాత్మక శక్తి మెరుగుపడుతుంది. దీంతోపాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారు. -దోమందల రేణుక, గ్రామస్తురాలు

ఏఎన్ఎంలకు ట్యాబ్లెట్ పీసీలు..

- ఆన్‌లైన్‌లో పొందుపరచనున్న తల్లీ, బిడ్డల సేవలు..
- వైద్యసేవల తో పెరగనున్న పర్యవేక్షణ
- జిల్లాలో 420 మందికి ట్యాబ్‌లు
- 12 రకాల సేవలు ఆన్‌లైన్‌లో నిక్షిప్తం


పాల్వంచలో ట్యాబ్‌లపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్న డీఎంఅండ్‌హెచ్ఓ దయానందస్వామి (ఫైల్)


వైద్య సమాచారం సేకరిస్తున్న ఏఎన్ఎంలు

కొత్తగూడెం, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ దవాఖానల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసేవలు మరింత మెరుగుపరిచేందుకు తెలంగాణ సర్కార్ మరో ముందడుగు వేస్తుంది. గ్రామస్థాయిలో జరిగే ఆరోగ్య సేవలు, రోజు వారి ఆసుపత్రుల్లో ఓపీ రోగుల వివరాలు, మందులు, టీకాలు తదితర సమాచారాన్ని ఆరోగ్య కార్యకర్తలు ఆన్‌లైన్ చేయను న్నారు. ఇందుకు గాను ప్రభుత్వం ఒక్కో సబ్ సెంటర్‌కు టాబ్లెట్ పీసీ అందజేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అవసరమైన 420 టాబ్లెట్ పీసీలు ఏఎన్ ఎంలకు అందజేయాల్సి ఉండగా ఫస్ట్ ఏఎన్ఎంలకు తొలి విడతగా అందజేశారు. ఇకపై ఆరోగ్య కార్యకర్తలే నేరుగా వారికి ఇస్తున్న ట్యాబ్‌లెట్ పీసీల ద్వారా ఆరోగ్య సేవలు ఆన్‌లైన్ చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు జిల్లాలో 267 సబ్ సెంటర్లు ఉండగా అందులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 240, అర్బన్ హెల్త్ సెంటర్‌ల పరిధిలో 27 సబ్ సెంటర్లు ఉన్నాయి. ఇదే కాకా జిల్లా కేంద్ర దవాఖానాలతో పాటు భద్రాచలం, ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట ఏరియాల్లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు ఉన్నాయి. మాతా శిశు సంరక్షణకు సంబంధించిన వివరాలన్నీ ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

తొలి విడత సబ్‌సెంటర్లకు..

ప్రయోగాత్మకంగా తల్లీబిడ్డల ఆరోగ్య సేవలు అన్‌లైన్ చేయడం కోసం తొలి విడతగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే ఏఎన్ఎంలకు ట్యాబ్‌లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు చేతులు మీదుగా పంపిణీ చేశారు. మిగతా ఏరియాల్లో సంబంధిత అధికారులు పంపిణీ చేశారు. ఆర్‌సీహెచ్ పోర్టల్ ద్వారా ఆశాఖ సిబ్బంది గ్రామాల్లో రోగులు సమాచారాన్ని అప్‌లోడ్ చేస్తారు. గర్భిణి, తల్లులు, పిల్లలు సమాచారాన్ని ఆన్‌లైన్ చేయనున్నారు. ప్రతీ రోగి కేస్ షీట్‌లా ఈ సమాచారం ఉపయోగపడనుంది. తొలి దశలో 420 మంది ఏఎన్ఎంలకు ట్యాబ్‌ల వినియోగం గురించి జిల్లా వైద్యరోగ్య శాఖ శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 267 సబ్ సెంటర్లు ఉన్నాయి.

పొందుపరచాల్సిన వివరాలు...

మహిళలకు 15 సంవత్సరాల నుంచి 49 సంవత్సరాలు వచ్చే వరకు వారి అందించే సేవలు నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రసవం తర్వాత వారికి ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం, శిశువుకు వేసిన టీకాలు ఆన్‌లైన్ చేయడం చేయాలి. హెచ్ఐవీ, కుష్టు, క్షయ, వ్యాధి గ్రస్తులకు అందజేస్తున్న వైద్య వివరాలు కూడా నమోదు చేయాలి. అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించే వైద్యసేవలుతో పాటు ఇమ్యునైజేషన్,పోలియో చుక్కల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి.


శిక్షణకు హాజరైన జిల్లాలోని ఏఎన్ఎంలు (ఫైల్)

గ్రామస్థాయిలో సమాచారం అధికారులకు తెలుస్తుంది..



సబ్ సెంటర్‌కు ట్యాబ్ పీసీ లు ఇవ్వడం వల్ల గ్రామ స్థాయిలో సమాచారం అధికారులకు క్షణాల్లో తెలుస్తుంది. సమస్యలు కూడా అంతే త్వరగా పరిష్కారం అవుతాయి. ఎలిజిబుల్ కపుల్, గర్భిణి,తల్లీబిడ్డకు అందించే సేవలు,ఆ తల్లి కుటుంబ సమాచారం పూర్తి స్థాయిలో ఆన్‌లైన్ చేయడం జరుగుతుంది.. ఇమ్యునైజేషన్ ఏవిధంగా జరుగుతుంది అనేదానిపై అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. మనం ఏ గ్రామంలో పని చేస్తున్నాము అధికారులకు తెలుస్తుంది. -పాయం లక్ష్మి ఏఎన్ఎం లక్ష్మీదేవిపల్లి సబ్ సెంటర్

గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా సమాచారం ...



వైద్యశాఖ సమాచారం ఆన్‌లైన్ చేయడం వల్ల క్షణాల్లో ఎక్కడ ఏం జరిగినా తెలుస్తుంది. గ్రామాల్లో సేవలు లబ్ధిదారులకు అందుతున్నాయో లేవో తెలుస్తుంది. ప్రభుత్వ వైద్యం పేదలకు ఇంకా సులువుగా చేరుతుంది. ప్రభుతం ద్వారా వైద్యశాఖ అందించే సేవలు ఎంత మేరకు అందుతున్నాయో ఉన్నతాధికారులు పరిశీలించడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే పాల్వంచలో 420 మంది ఏఎన్ఎంలకు ట్యాబ్‌ల గురించి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ట్యాబ్‌లు పంపిణీ చేసి అప్‌లోడ్ చేసే విధానం గురించి తెలియజేశాం. -దయానంద స్వామి, జిల్లా వైద్యశాఖ అధికారి

పూలసాగు.. భలే బాగు..

- మార్కెట్‌లో బంతి, కనకాంబరాలకు మంచి డిమాండ్..
- ఉద్యనవన పంటల సాగు కోసం ప్రభుత్వం రైతులకు చేయూత



రైతులు సాగుచేసిన బంతిపూలు, కనకాంబరంతోటలు..

బోనకల్లు : ప్రభుత్వం ఉద్యనవన పంటలు సాగు చేసుకునే రైతులను ప్రోత్సహిస్తూ వారిని లాభాల బాటలో నడిపించడం కోసం ప్రత్యేకంగా సబ్సిడీలను ప్రకటించి వారి అభివృద్ధికకి తోడ్పాటునందిస్తుంది. దీనికి తోడు వాణిజ్య పంటలపై రైతులు అయిష్టంగా ఉండటంతో పాటు, ఉద్యనవన పంటలపై మొగ్గుచూపడంతో మండలంలోని ముష్టికుంట్ల గ్రామ రైతులు కనకాంబరాలు, బంతిపూల సాగుపై ఆసక్తి చూపడంతో చిరునోముల, బోనకల్లు , మరికొన్ని గ్రామాల్లో ఈ రైతులను ఆదర్శంగా తీసుకొని పూలసాగు చేశారు.

కనకాంబరం లాభసాటి

కనకాంబరం ఏడాదికి ఒక్కసారి మాత్రమే సాగు చేసుకోవడం రైతులకు లాభసాటిగా ఉంటుంది. ఎకరాకు రూ. 80 వేల పెట్టుబడితో మరో లక్ష రూపాయలు ఆదాయం చేకూరుతుంది. ఎకరాకు రూ.20 వేల మొక్కలు నాటడం వల్ల ఒక్కొక్క మొక్క రూపాయి చొప్పున రైతులు కొనుగోలు చేస్తున్నారు. శ్రావణమాసంలో కిలో వెయ్యి రూపాయలు, మిగిలిన మాసాలో రూ.500, అన్‌సీజన్‌లో రూ.200 పలకడంతో రైతులకు కనకాంబరం సాగు లాభసాటిగా ఉంది. ఒక ఏడాది సాగుచేస్తే రెండేళ్లు దిగుబడి వస్తుంది. పూలను ఖమ్మం, విజయవాడ మార్కెట్‌లకు తరలిస్తున్నారు.

బంతిపూలకు భలేగిరాకీ

బంతిపూల సాగు లాభాసాటిగా ఉండటంతో రైతులు మొగ్గుచూపుతున్నారు. బతుకమ్మ సంబురాలకు అయ్యప్పలు, లక్ష్మీతిరుపతమ్మ దీక్షాస్వాములు బంతిపూలు వాడకం వల్ల రైతులకు మంచి గిరాకీ ఏర్పడింది. శుభకార్యాలకు బంతిపూలు కొనుగోలు చేయడం రైతులకు మంచి లాభాలు వస్తున్నాయి. ఎకరాకు 60 క్వింటాళ్లు దిగుబడి వస్తుంది. వీటిని ఖమ్మం, విజయవాడ, స్థానికంగా రైతులు విక్రంచడంతో కేజీ రూ.50 పలుకుతుంది. ఎకరాకు రూ.80 వేలు పెట్టుబడి పెడితే రూ.1,80,000 ఆదాయం లభిస్తుంది. బంతిసాగు ఏడాదిలో రెండుసార్లు సాగుచేసుకోవచ్చు ఎకరాకు 10 వేల మొక్కలు నాటుకోవాలి.

పూలకు మార్కెట్‌లో గిరాకీ...



మార్కెట్‌లో కనకాంబారాలు, బంతిపూలకు మంచిగిరాకీ ఉంది. సీజన్‌కు అనుగుణంగా పూల సాగు చేసి లాభాలు పొందుతున్నాం. ఎకరాకు అన్ని ఖర్చులు పోను రూ. లక్ష లాభం వస్తుంది. అయిదేళ్లుగా పూలసాగును చేస్తున్నాం. ఖమ్మం, విజయవాడ మార్కెట్‌కు తరలిస్తాం. నేను రెండు ఎకరాల బంతి, రెండు ఎకరాల్లో కనకాంబరం సాగు చేశా.

-బొడ్డుపల్లి మల్లికార్జున్, రైతు, ముష్టికుంట్ల

స్థానికంగా అమ్మితే మంచి లాభాలు...



పూలసాగు చేసి స్థానికంగా అమ్మడం వల్ల లాభాలు వస్తున్నాయి. కౌలుకు ఎకరం భూమి తీసుకొని అర ఎకరం బంతిసాగు చేశాం. ఎకరానికి రూ.1.10 లక్షలు కౌలుతో కలిపి పెట్టుబడి పెట్టాం. దిగుబడి లాభసాటిగా ఉంది. గత సంవత్సరం నుంచి సాగు చేస్తున్నాం. ఎకరానికి రూ.80 నుంచి లక్ష రూపాయలు లాభం వస్తుంది. స్థానికంగా పూల గిరాకీ లేకపోతే ఖమ్మం తీసుకెళ్లి అమ్ముకుంటాం. పూలసాగు లాభసాటిగా ఉంది.

-బొడ్డుపల్లి జానకమ్మ, మహిళా రైతు, ముష్టికుంట్ల

అద్భుతం.. ఆదర్శం..

నాగవరప్పాడు అంగన్‌వాడీ-2 కేంద్రం

- డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన..
- నెలవారీ ప్రీస్కూల్ కిట్..
- పౌష్టికాహారం.. తల్లి ఒడిని మరిపించే లాలన
- గోడలపై పెయింటింగ్‌లు, పోస్టర్ల ద్వారా చిన్నారులకు తర్ఫీదు



విద్యార్థుల ప్రగతిని తెలిపే నెలవారీ ప్రీస్కూల్ కిట్




నాగవరపాడు అంగన్‌వాడీ కేంద్రం-2, భోజనం చేస్తున్న చిన్నారులు...

మధిరరూరల్ : ఆరోగ్యమే మహాభాగ్యం.. ఇది నిజం. మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. మేము సైతం బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములంటూ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు తమవంతు కృషిచేస్తామంటూ ఈ అంగన్‌వాడీకేంద్రం సిబ్బంది, సూపర్‌వైజర్ రుజువు చేస్తున్నారు. తమ అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన ఆహారాన్ని తమ కేంద్ర ప్రాంగణంలోనే స్వయంగా సేంద్రియ పద్ధతుల్లో ఆకుకూరలు, కూరగాయలు సాగు చేస్తున్నారు. ఇంకా విద్యాబోధన విషయానికి వస్తే ఇప్పటి వరకు మధిర ప్రాజెక్టు పరిధిలోనే కాదు.. జిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా ఇక్కడ ఎల్ఈడీ టీవీ ద్వారా డిజిటల్ విద్యాబోధన చేయడంతో పాటు, గోడలపై పెయింటింగ్, పోస్టర్ల ద్వారా చిన్నారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం, గుడ్డు, పాలు, పోషకాహారంతో కూడిన భోజనం... మరోపక్క నాణ్యమైన డిజిటల్ విద్యను అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యను బలోపేతం చేసేందుకు చేపట్టిన చర్యలు సఫలీకృతమయ్యే దిశగా ఈ కేంద్రం ముందుకు అడుగులు వేస్తుంది. మధిర ప్రాజెక్టు సెక్టార్ సూపర్‌వైజర్ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు తన సొంత డబ్బులు లక్ష రూపాయలు వెచ్చించి ఈ కేంద్రంలో ఇంటీరియర్ డిజైన్ ఏర్పాటు చేశారు. ఇది మండల పరిధిలోని నాగవరప్పాడు గ్రామంలోని అంగన్‌వాడీ- 2 కేంద్రం పనితీరు.

డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన...

ఈ కేంద్రంలో డిజిటల్ విద్యను అందించేందుకు టీచర్, సెక్టార్ సూపర్‌వైజర్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ వితరణతో ఎల్ఈడీ టీవీని ఏర్పాటుచేశారు. చిన్నారులకు సులభంగా అర్థమయ్యేరీతిలో కథలు, పాటలు, తెలుగు, ఆంగ్ల అక్షరమాల, గణిత తదితర విద్యాబోధనను అందిస్తున్నారు. చిన్నారులను ఆకర్శించే విధంగా గోడలపై తెలుగు, ఇంగ్లిష్ అక్షరమాల, గణితం అంకెలు, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, జంతువులు, బొమ్మలతో కూడిన పెయింటింగ్‌లతో పాటు, చార్టులను ఏర్పాటుచేసి వారి మేధాశక్తిని పెంచేందుకు కృషిచేస్తున్నారు. ఈకేంద్రంలో చిన్నారులు చెప్పే సమాధానాలు చూసి ప్రతిఒక్కరూ ఆశ్చర్యపోవాల్సిందే.

సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగు...

అంగన్‌వాడీ కేంద్రంలోని ఆవరణలోనే సేంద్రియ పద్ధతిలో ఆకుకూరలు, కూరగాయల సాగుచేస్తున్నారు. పండించిన ఆకుకూరలు, కూరగాయాలతో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని వండి చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అందిస్తున్నారు. సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు కంపోస్టుఫిట్‌ను సైతం ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాకుండా చిన్నారులు తాగేందుకు ప్యూరిఫైడ్ వాటర్‌ను సైతం అందిస్తున్నారు.

ప్రీస్కూల్ ప్రొఫైల్ బ్యాగ్స్...

ప్రతి విద్యార్థికి సంబంధించిన వ్యక్తిగత బ్యాగులు ఉంచి విద్యార్థులు తాము నేర్చుకున్న పాఠ్యాంశాలను రాతపుస్తకాలు, డ్రాయింగ్, వారు నేర్చుకున్న తెలుగు కథ, వారు చెప్పే కథలకు సంబంధించిన బండాగారాన్ని భద్రపరిచేందుకు వ్యక్తిగత బ్యాగును ఏర్పాటు చేశారు.

నెలవారీ ప్రీస్కూల్ కిట్...

ప్రతి విద్యార్థి నేర్చుకున్న పాఠ్యాంశాలు, కథలు, సామెతలు, తెలుగు, ఇంగ్లిష్, గణితం, జనరల్ నాలెడ్జ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి, గవర్నర్ వంటి వివిధ పదవులు చేస్తున్న వారి పేర్లు, నెలవారి నివేదికను తయారు చేసి వారి తెలివితేటలను అంచనా వేసేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

గోడలపై చిత్రాల రూపంలో...

ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు, ఇందిర అమృతహస్తం, ఆరోగ్యలక్ష్మీ పథకం మెనూ, సమీకృత శిశు అభివృద్ధి సేవలు, టీకాలు, క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోండి-పండంటి బిడ్డకు జన్మనివ్వండి వంటి వివరాలను గోడలపై పెయింటింగ్‌తో లిఖించడంతో పాటు, పోస్టర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులకు, గర్భిణులకు, ప్రజలకు వివరిస్తున్నారు.


చిన్నారులకు వివరించడానికి గోడలపై ఏర్పాటు చేసిన పోస్టర్లు...


కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆట వస్తువులతో ఆడుకుంటున్న చిన్నారులు..

మోడల్ అంగన్‌వాడీ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం...


నా సెక్టార్‌లో ఉన్న 20 కేంద్రాల్లో 10కేంద్రాలను మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ధ్యేయం. అందుకే విశాలమైన ప్రాంగణంలో ఉన్న నాగవరప్పాడు-2 అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంచుకున్నా. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు, నాణ్యమైన విద్యాబోధనకు డిజిటల్ విద్య ఎంతో దోహదపడుతుంది. సేంద్రియ పద్ధతుల్లో కేంద్రానికి అవసరమైన ఆకుకూరలు, కూరగాయలు సాగుచేసి వీటితో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం. -వై.శశిషర్మిలాదేవి, సూపర్‌వైజర్

ఈ వృత్తిలో కొనసాగడం వరం...


అంగన్‌వాడీ టీచర్‌గా వృత్తిలో కొనసాగడం వరంగా భావిస్తున్నా. చిన్నారులకు విద్యాబోధనతో పాటుగా గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ వారికి సేవలు అందించడం ఆనందంగా ఉంది. ఉన్న ఊరిలోనే ఉద్యోగం చేస్తూ తమ గ్రామంలోని చిన్నారులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నాం. అంగన్‌వాడీ టీచర్లకు జీతాలు పెంచి ప్రోత్సహించి మాకంటూ ఒక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దే. కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

-తెల్లమేకల సరిత, అంగన్‌వాడీ టీచర్

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య


ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా అంగన్‌వాడీ కేంద్రంలో నాణ్యమైన విద్య అందుతుంది. ఈ కేంద్రంలో డిజిటల్ పద్ధతిలో విద్యను అందించడంతో పాటు, వాల్‌పోస్టర్లు, గోడలపై చిత్రాల ద్వారా పిల్లలు త్వరితగతిన అర్థం చేసుకుంటున్నారు. చిన్నారుల్లో సృజనాత్మక శక్తి మెరుగుపడుతుంది. దీంతోపాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారు.

-దోమందల రేణుక, గ్రామస్తురాలు

ఏఎన్ఎంలకు టాబ్లెట్ పీసీలు..

- ఆన్‌లైన్‌లో పొందుపరచనున్న తల్లీ, బిడ్డల సేవలు..
- వైద్యసేవల తో పెరగనున్న పర్యవేక్షణ
- జిల్లాలో 420 మందికి ట్యాబ్ లు
- 12 రకాల సేవలు ఆన్‌లైన్‌లో నిక్షిప్తం


పాల్వంచలో ట్యాబ్‌లపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్న డీఎంఅండ్‌హెచ్ఓ దయానందస్వామి (ఫైల్)


వైద్య సమాచారం సేకరిస్తున్న ఏఎన్ఎంలు

కొత్తగూడెం, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ దవాఖానల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసేవలు మరింత మెరుగు పరిచేందుకు తెలంగాణ సర్కార్ మరో ముందడుగు వేస్తుంది. గ్రామస్థాయిలో జరిగే ఆరోగ్య సేవలు, రోజు వారి ఆసుపత్రుల్లో ఓపీ రోగుల వివరాలు, మందులు, టీకాలు తదితర సమాచారాన్ని ఆరోగ్య కార్యకర్తలు ఆన్‌లైన్ చేయనున్నారు. ఇందుకు గాను ప్రభుత్వం ఒక్కో సబ్ సెంటర్‌కు టాబ్లెట్ పీసీ అందజేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అవసరమైన 420 టాబ్లెట్ పీసీలు ఏఎన్ ఎంలకు అందజేయాల్సి ఉండగా ఫస్ట్ ఏఎన్ఎంలకు తొలి విడతగా అందజేశారు. ఇకపై ఆరోగ్య కార్యకర్తలే నేరుగా వారికి ఇస్తున్న ట్యాబ్‌లెట్ పీసీల ద్వారా ఆరోగ్య సేవలు ఆన్‌లైన్ చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు జిల్లాలో 267 సబ్ సెంటర్లు ఉండగా అందులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 240, అర్బన్ హెల్త్ సెంటర్‌ల పరిధిలో 27 సబ్ సెంటర్లు ఉన్నాయి. ఇదే కాకా జిల్లా కేంద్ర దవాఖానాలతో పాటు భద్రాచలం, ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట ఏరియాల్లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు ఉన్నాయి. మాతా శిశు సంరక్షణకు సంబంధించిన వివరాలన్నీ ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

తొలి విడత సబ్‌సెంటర్లకు..

ప్రయోగాత్మకంగా తల్లీబిడ్డల ఆరోగ్య సేవలు అన్‌లైన్ చేయడం కోసం తొలి విడతగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే ఏఎన్ఎంలకు ట్యాబ్‌లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు చేతులు మీదుగా పంపిణీ చేశారు. మిగతా ఏరియాల్లో సంబంధిత అధికారులు పంపిణీ చేశారు. ఆర్‌సీహెచ్ పోర్టల్ ద్వారా ఆశాఖ సిబ్బంది గ్రామాల్లో రోగులు సమాచారాన్ని అప్‌లోడ్ చేస్తారు. గర్భిణి, తల్లులు, పిల్లలు సమాచారాన్ని ఆన్‌లైన్ చేయనున్నారు. ప్రతీ రోగి కేస్ షీట్‌లా ఈ సమాచారం ఉపయోగపడనుంది. తొలి దశలో 420 మంది ఏఎన్ఎంలకు ట్యాబ్‌ల వినియోగం గురించి జిల్లా వైద్యరోగ్య శాఖ శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 267 సబ్ సెంటర్లు ఉన్నాయి.

పొందుపరచాల్సిన వివరాలు...

మహిళలకు 15 సంవత్సరాల నుంచి 49 సంవత్సరాలు వచ్చే వరకు వారి అందించే సేవలు నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రసవం తర్వాత వారికి ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం, శిశువుకు వేసిన టీకాలు ఆన్‌లైన్ చేయడం చేయాలి. హెచ్ఐవీ, కుష్టు, క్షయ, వ్యాధి గ్రస్తులకు అందజేస్తున్న వైద్య వివరాలు కూడా నమోదు చేయాలి. అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించే వైద్యసేవలుతో పాటు ఇమ్యునైజేషన్,పోలియో చుక్కల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి.


శిక్షణకు హాజరైన జిల్లాలోని ఏఎన్ఎంలు (ఫైల్)

గ్రామస్థాయిలో సమాచారం అధికారులకు తెలుస్తుంది..


సబ్ సెంటర్‌కు ట్యాబ్ పీసీ లు ఇవ్వడం వల్ల గ్రామ స్థాయిలో సమాచారం అధికారులకు క్షణాల్లో తెలుస్తుంది. సమస్యలు కూడా అంతే త్వరగా పరిష్కారం అవుతాయి. ఎలిజిబుల్ కపుల్, గర్భిణి,తల్లీబిడ్డకు అందించే సేవలు,ఆ తల్లి కుటుంబ సమాచారం పూర్తి స్థాయిలో ఆన్‌లైన్ చేయడం జరుగుతుంది.. ఇమ్యునైజేషన్ ఏవిధంగా జరుగుతుంది అనేదానిపై అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. మనం ఏ గ్రామంలో పని చేస్తున్నాము అధికారులకు తెలుస్తుంది.

-పాయం లక్ష్మి ఏఎన్ఎం లక్ష్మీదేవిపల్లి సబ్ సెంటర్

గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా సమాచారం ...


వైద్యశాఖ సమాచారం ఆన్‌లైన్ చేయడం వల్ల క్షణాల్లో ఎక్కడ ఏం జరిగినా తెలుస్తుంది. గ్రామాల్లో సేవలు లబ్ధిదారులకు అందుతున్నాయో లేవో తెలుస్తుంది. ప్రభుత్వ వైద్యం పేదలకు ఇంకా సులువుగా చేరుతుంది. ప్రభుతం ద్వారా వైద్యశాఖ అందించే సేవలు ఎంత మేరకు అందుతున్నాయో ఉన్నతాధికారులు పరిశీలించడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే పాల్వంచలో 420 మంది ఏఎన్ఎంలకు ట్యాబ్‌ల గురించి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ట్యాబ్‌లు పంపిణీ చేసి అప్‌లోడ్ చేసే విధానం గురించి తెలియజేశాం.

-దయానంద స్వామి, జిల్లా వైద్యశాఖ అధికారి

పూలసాగు.. భలే బాగు..

- మార్కెట్‌లో బంతి, కనకాంబరాలకు మంచి డిమాండ్..
- ఉద్యనవన పంటల సాగు కోసం ప్రభుత్వం రైతులకు చేయూత



రైతులు సాగుచేసిన బంతిపూలు, కనకాంబరంతోటలు..

బోనకల్లు : ప్రభుత్వం ఉద్యనవన పంటలు సాగు చేసుకునే రైతులను ప్రోత్సహిస్తూ వారిని లాభాల బాటలో నడిపించడం కోసం ప్రత్యేకంగా సబ్సిడీలను ప్రకటించి వారి అభివృద్ధికకి తోడ్పాటునందిస్తుంది. దీనికి తోడు వాణిజ్య పంటలపై రైతులు అయిష్టంగా ఉండటంతో పాటు, ఉద్యనవన పంటలపై మొగ్గుచూపడంతో మండలంలోని ముష్టికుంట్ల గ్రామ రైతులు కనకాంబరాలు, బంతిపూల సాగుపై ఆసక్తి చూపడంతో చిరునోముల, బోనకల్లు , మరికొన్ని గ్రామాల్లో ఈ రైతులను ఆదర్శంగా తీసుకొని పూలసాగు చేశారు.

కనకాంబరం లాభసాటి

కనకాంబరం ఏడాదికి ఒక్కసారి మాత్రమే సాగు చేసుకోవడం రైతులకు లాభసాటిగా ఉంటుంది. ఎకరాకు రూ. 80 వేల పెట్టుబడితో మరో లక్ష రూపాయలు ఆదాయం చేకూరుతుంది. ఎకరాకు రూ.20 వేల మొక్కలు నాటడం వల్ల ఒక్కొక్క మొక్క రూపాయి చొప్పున రైతులు కొనుగోలు చేస్తున్నారు. శ్రావణమాసంలో కిలో వెయ్యి రూపాయలు, మిగిలిన మాసాలో రూ.500, అన్‌సీజన్‌లో రూ.200 పలకడంతో రైతులకు కనకాంబరం సాగు లాభసాటిగా ఉంది. ఒక ఏడాది సాగుచేస్తే రెండేళ్లు దిగుబడి వస్తుంది. పూలను ఖమ్మం, విజయవాడ మార్కెట్‌లకు తరలిస్తున్నారు.

బంతిపూలకు భలేగిరాకీ

బంతిపూల సాగు లాభాసాటిగా ఉండటంతో రైతులు మొగ్గుచూపుతున్నారు. బతుకమ్మ సంబురాలకు అయ్యప్పలు, లక్ష్మీతిరుపతమ్మ దీక్షాస్వాములు బంతిపూలు వాడకం వల్ల రైతులకు మంచి గిరాకీ ఏర్పడింది. శుభకార్యాలకు బంతిపూలు కొనుగోలు చేయడం రైతులకు మంచి లాభాలు వస్తున్నాయి. ఎకరాకు 60 క్వింటాళ్లు దిగుబడి వస్తుంది. వీటిని ఖమ్మం, విజయవాడ, స్థానికంగా రైతులు విక్రంచడంతో కేజీ రూ.50 పలుకుతుంది. ఎకరాకు రూ.80 వేలు పెట్టుబడి పెడితే రూ.1,80,000 ఆదాయం లభిస్తుంది. బంతిసాగు ఏడాదిలో రెండుసార్లు సాగుచేసుకోవచ్చు ఎకరాకు 10 వేల మొక్కలు నాటుకోవాలి.

పూలకు మార్కెట్‌లో గిరాకీ...


మార్కెట్‌లో కనకాంబారాలు, బంతిపూలకు మంచిగిరాకీ ఉంది. సీజన్‌కు అనుగుణంగా పూల సాగు చేసి లాభాలు పొందుతున్నాం. ఎకరాకు అన్ని ఖర్చులు పోను రూ. లక్ష లాభం వస్తుంది. అయిదేళ్లుగా పూలసాగును చేస్తున్నాం. ఖమ్మం, విజయవాడ మార్కెట్‌కు తరలిస్తాం. నేను రెండు ఎకరాల బంతి, రెండు ఎకరాల్లో కనకాంబరం సాగు చేశా.

-బొడ్డుపల్లి మల్లికార్జున్, రైతు, ముష్టికుంట్ల

స్థానికంగా అమ్మితే మంచి లాభాలు...


పూలసాగు చేసి స్థానికంగా అమ్మడం వల్ల లాభాలు వస్తున్నాయి. కౌలుకు ఎకరం భూమి తీసుకొని అర ఎకరం బంతిసాగు చేశాం. ఎకరానికి రూ.1.10 లక్షలు కౌలుతో కలిపి పెట్టుబడి పెట్టాం. దిగుబడి లాభసాటిగా ఉంది. గత సంవత్సరం నుంచి సాగు చేస్తున్నాం. ఎకరానికి రూ.80 నుంచి లక్ష రూపాయలు లాభం వస్తుంది. స్థానికంగా పూల గిరాకీ లేకపోతే ఖమ్మం తీసుకెళ్లి అమ్ముకుంటాం. పూలసాగు లాభసాటిగా ఉంది.

-బొడ్డుపల్లి జానకమ్మ, మహిళా రైతు, ముష్టికుంట్ల

మధిర

ntnews.com ntkhammam.com

ఓడీఎఫ్‌గా మామునూరు..

ఎర్రుపాలెం, జనవరి 2 : మండలంలోని మామునూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ఎంపీడీవో రాంబాబు హాజరై మాట్లాడుతూ.. మామునూరులో 145 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉండగా వందశాతం మరుగుదొడ్లను పూర్తిచేసి ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ గూడూరు రమణారెడ్డి ఎంతో కృషిచేశారని పేర్కొన్నారు. ఓడీఎఫ్ గ్రామంగా మార్చేందుకు తన సొంతనిధులను సైతం ఖర్చు చేశారని కొనియాడారు. ఆయనను ప్రత్యేకంగా కృషిచేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు రమణారెడ్డి, ఎంపీటీసీ శారమ్మ, ఏపీవో కృష్ణ, మోహన్‌రావు, హరి, దంతాల కృష్ణయ్య, వంగల రామకృష్ణ, ఎస్.కే.నన్నేసాహెబ్, ఎస్.కే.సుభాని, కోట రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న దృశ్యం

చింతకాని, జనవరి 2 : ప్రతి మూడు నెలలకొకసారి గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నవాబ్‌పాషా, ఈఓఆర్‌డీ మడూరి రామయ్య తెలిపారు. మండలంలోని బొప్పారం, బస్వాపురం, నాగిలిగొండ గ్రామాలలో మంగళవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామసభల ద్వారా గ్రామాలలోని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అంతేకాకుండా ఇంటిపన్నులు, పంప్‌కన్షెకన్, నీటిపన్ను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు యస్‌కె బోదల్‌భీ, బొడ్డు సుగుణమ్మ, జమ్ముల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ బూరుగడ్డ జ్యోతి, హరికొట్ల భారతమ్మ, పంచాయతీ కార్యదర్శులు బత్తిన శ్రీనివాసరావు, కొండపల్లి అనీల్‌కుమార్, శశిరేఖా, గ్రామస్తులు బొడ్డు కొండలు, బూరుగడ్డ లక్ష్మీనారాయణ, ఎస్‌కె సిలార్‌సాహెబ్, బుర్రా ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంటింటికీ గోదాదేవి మహోత్సవం

మధిర, నమస్తేతెలంగాణ, జనవరి 2 : ఇంటింటికీ గోదాదేవి మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారికి పాశురమును మేళ్లచెరువు వెంకటేశ్వరరావు దంపతులు, కంఠమాలను ఖమ్మం పట్టణానికి చెందిన ధరిణి రవికుమార్ సమర్పించారు. కోదాడ వాస్తవ్యులు రజనీకాంతాచార్యులు పర్యవేక్షణలో ఈ పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ గోదాదేవీ మహోత్సవాన్ని దాచేపల్లి ముత్యాలరావు నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సంపత్‌కుమార్‌చార్యులు, పంతిని శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను జరిపారు. ముందుగా మండల కేంద్రంలోని వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



స్వామివారికి పాశురమును సమర్పిస్తున్న భక్తులు

కార్యక్రమంలో వికాస తరంగిని సభ్యులు, రామరామానుజ సుప్రభాత గోష్టి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ది ఎండ్ లఘుచిత్ర ట్రైలర్ ఆవిష్కరణ

మధిర, నమసేతెలంగాణ, జనవరి 2 : మా క్రియేషన్స్ మధిర పతాకంపై నిర్మించిన 'ది ఎండ్' లఘుచిత్ర ట్రైలర్‌ను మంగళవారం మధిర పట్టణంలోని సబ్‌జైల్‌లో జైల్ సూపరిండెంట్ రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సామాజిక సమస్యలను ఎన్నుకుని ఇటువంటి లఘుచిత్రాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రయత్నిస్తున్న మా క్రియేషన్స్ యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ది ఎండ్ లఘుచిత్ర దర్శకుడు ఎం.మనోహర్ మాట్లాడుతూ.. చెడు వ్యసనాలకు బానిసలైన యువత, వారి జీవితాన్ని ఎలా చిద్రం చేసుకొని కన్నవాళ్లకు కన్నీళ్లను మిగిల్చారు అనే ఇతివృత్తాన్ని ది ఎండ్ లఘుచిత్రంలో చూపించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ లఘుచిత్రాన్ని జనవరి 12న స్వామి వివేకానంద జయంతి(జాతీయ యువజన దినోత్సవం) రోజున విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కంభంపాటి సురేష్, అక్బర్‌వలీపాషా, ప్రతాప్, శ్రీనివాస్, బ్రహ్మం, అజయ్ పాల్గొన్నారు.



లఘుచిత్ర ట్రైలర్‌ను ఆవిష్కరిస్తున్న రాజ్‌కుమార్

ప్రణాళికలతోనే గ్రామాల అభివృద్ధి

బోనకల్లు, జనవరి 2 : ప్రణాళికలతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పీటీసీ బాణోతు కొండ, బోనకల్లు సర్పంచ్ చావా వెంకటేశ్వరరావులు అన్నారు. మంగళవారం మండలంలోని బోనకల్లు, చిరునోముల, జానకీపురం, చిరునోముల గ్రామాల్లో గ్రామాల అభివృద్ధి- ప్రణాళికలపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామాల్లోని సమస్యలపై అధికారులు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు తయారు చేయడానికి గ్రామస్తులు ప్రతిమూడునెలల కొకసారి జరుగుతాయన్నారు. ఈ గ్రామసల్లో గ్రామంలో జరిగి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతుందా లేదా అనే విషయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే గ్రామాల అభివృద్ధిపై ప్రణాళికలను తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేధిక ద్వారా పంపించడం జరుగుతుందన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

కార్యక్రమంలో ఈవోఆర్డీ గీతాశ్రీ, సర్పంచ్‌లు శాఖమూరి రాజశేఖర్, మాలెంపాటి వాణీ, బోనకల్లు సహకార సంఘం అధ్యక్షులు యార్లగడ్డ చిన్ననరసింహారావు, కార్యదర్శులు హజ్రత్‌వలి, నందిశెట్టి నాగేశ్వరరావు, బుద్ధుల లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం

మధిరరూరల్, జనవరి 2 : మండలంలోని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్షయవ్యాధి నివారణపై ఆశా కార్యకర్తలకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ బీ.బాలాజీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో క్షయవ్యాధి గ్రస్తులకు వారానికి మూడు రోజుల పాటు మందులు ఇవ్వడం జరిగిందని, కానీ ప్రస్తుతం క్షయవ్యాధి ఉన్న వారికి ప్రతిరోజు మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షయవ్యాధి గ్రస్తులు పౌష్టికాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలన్నారు. క్షయవ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, 2035 నాటికి మన దేశంలో క్షయవ్యాధి నిర్మూళనకు నడుం బిగించిందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వై.పద్మావతి, సిబ్బంది సందీప్, శివ, దానయ్య, బాబురావు, భాస్కర్‌రావు, పద్మావతి, మరియరాణి పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ బాలాజీ

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చింతకాని, జనవరి 2 : టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎంఈఓ అబ్రహం, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గాభవాని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యారంగంలో వస్తున్న మార్పులు, సమస్యలు పరిష్కరించడంలో టీఎస్‌యూటీఎఫ్ ముందంజలో ఉందన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, మీరాహుస్సేన్, గాదె సత్యనారాయణ, టీ శ్రీనివాసరావు, కన్నయ్య, కుమార్, శశికళ, కృష్ణ, లక్ష్మీ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం

మధిరరూరల్, జనవరి 2 : టీఆర్ఎస్ నాయకులు కుంచం కృష్ణారావు, మల్లేశ్వరి కుమారుడు సాయి భరత్‌గుప్త జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల సేవాకేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక వికలాంగుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తోటివారి పట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండి ఇతరులకు సాయపడే విధంగా మనుగడ సాగించాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సేవాసదనం ప్రిన్సిపాల్‌కు 25 కేజీల బియ్యం, 20 కేజీల కందిపప్పును వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

మధిర, నమసేతెలంగాణ : కూసుమంచి హైస్కూల్ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని శ్రీవాసవి ఆర్యవైశ్య కల్యాణ మండప కమిటీ అధ్యక్షుడు ఇరుకుమళ్ల లక్ష్మీనరసింహారావు, ప్రధాన కార్యదర్శి పల్లబోతు ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం మధిర పట్టణంలోని శ్రీవాసవీ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశం వారు మాట్లాడుతూ.. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో చారుగుండ్ల నరసింహమూర్తి, ఇరుకుళ్ల రాధాకృష్ణమూర్తి, పబ్బతి రాంబ్రహ్మం, గొండేల సూర్యప్రకాశ్‌రావు, డి.ముత్యాలు, కోట మోహన్‌రావు పాల్గొన్నారు.

పంచాయతీ సమస్యల పరిష్కారానికి చర్యలు

మధిర, నమసేతెలంగాణ, జనవరి 2 : మధిర నగర పంచాయతీలో సమస్యల తక్షణ పరిష్కారం దిశగా తగిన చర్యలు చేపడుతున్నట్లు నగర పంచాయతీ చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి, కమిషనర్ ఎం.దేవేందర్ పేర్కొన్నారు. సర్వేక్షణ్‌లో భాగంగా మంగళవారం మధిర పంచాయతీ పరిధిలోని 13, 14, 15, 16, 17 వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వారి దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషిచేశారు. శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్లు కోనా సుచరిత, ములకలపల్లి వినయ్‌కుమార్, బొడ్డు నాగేశ్వరరావు, మునుగోటి నాగలక్ష్మీ, గుండెమెడ పావని, నాయకులు మొండితోక సుధాకర్, వీరమాచినేని శ్రీనివాసరావు, కోనా ధనికుమార్, గుండెమెడ బాలాజీ, మెప్మా టీఎంసీ జీ.సుజాత, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



శానిటేషన్ పనులను పర్యవేక్షిస్తున్న దృశ్యం

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఎర్రుపాలెం : పీఆర్‌టీయూ 2018 సంవత్సర క్యాలెండర్ మంగళవారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు, ఎంఈవో వై.ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్త సంవత్సరం మంచి జరగాలని ఆకాంక్షించారు. ముందుగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీ.నాగరాజు, ఆర్.శ్రీను, రాష్ట్ర బాధ్యు లు డీ.వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు బీ.రామారావు, సంగిరెడ్డి, వీరారెడ్డి, కృష్ణారెడ్డి, సీతారామిరెడ్డి, వీ.వీ.కృష్ణారెడ్డి, లింగయ్య, చిన్నప్ప, జీవరత్నం, శంకర్, బాలు, స్వామి, శివకుమార్, గోరిబాబు, పాల్గొన్నారు.



ఉచితంగా చీరలు పంపిణీ చేయడం అభినందనీయం

ఎర్రుపాలెం, జనవరి 2 : నిరుపేదలకు ఉచితంగా చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని టీఆర్ఎస్ జిల్లా నాయకులు లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గూడూరు రమణారెడ్డి వితరణతో మండల పరిధిలోని మామునూరులో మండలంలోని మూడు గ్రామాల్లోని నిరుపేద మహిళలకు 200మందికి ఆయన చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. గూడూరు రమణారెడ్డి గత 5 సంవత్సరాలుగా మహిళలకు చీరలు పంపిణీ చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ అంకసాల శ్రీనివాసరావు, ఎంపీటీసీ శారమ్మ, రాజు, శీలం అక్కమ్మ, శీలం లక్ష్మీ, సర్పంచ్‌లు సంజీవరెడ్డి, గుర్రాల పుల్లారెడ్డి, నాయకులు దేవరకొండ రవి, లక్కిరెడ్డి నర్సిరెడ్డి, శీలం వెంకటరెడ్డి, మారబత్తుల పురుషోత్తం, వెంకటేశ్వరరెడ్డి, శీలం ఉమామహేశ్వరి, వార్డుసభ్యులు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

భూసేకరణ వివరాలు వెంటనే సమర్పించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న నీటిపారుదల ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఎస్కే జోషి



కాన్ఫరెనస్‌లో పాల్గొన్న కలెక్టర్ లోకేష్‌కుమార్

వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఎస్కే జోషి

జిల్లాలో భూసేకరణకు రూ.110 కోట్లు ఖర్చు

కలెక్టర్ లోకేష్‌కుమార్

ఖమ్మం సిటీ, జనవరి 2 : నీటి పారుదల ప్రాజెక్టుల భూసేకరణ నిమిత్తం జిల్లాలకు విడుదల చేసిన నిధుల ఖర్చు, చేపట్టిన భూసేకరణ వివరాలను వెంటనే సమర్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎస్కే జోషీ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల నిర్మాణాల భూసేకరణ కోసం 4వేల కోట్లు విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన భూసేకరణ, దానికి గాను ఖర్చు చేసిన నిధులు, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకనూ మార్చి -2018 నాటికి అవసరమైన నిధులు తదితర అంశాలపై మంగళవారం డాక్టర్ ఎస్కే జోషీ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలకై చేపట్టిన భూ సేకరణకు సంబంధించిన సమగ్ర సమాచారంతో పాటు, ఖర్చు చేసిన నిధుల వివరాలను సహాయ, పునరావాస కమిషనర్ వారికి రేపటిలోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా భూ సేకరణ సంబంధించి, గ్రామాల సర్వే నెంబర్లు వారీగా పూర్తి సమాచారాన్ని భద్రపర్చాలని ప్రిన్సిపల్ సెక్రటరీ కలెక్టర్లకు సూచించారు. భూ సేకరణ నిధుల కేటాయింపు ఖర్చులకు సంబంధించిన వివరాలకై నిర్దేశించిన 1 నుంచి 3 వరకు గల పట్టికలలో ఆయా అధికారులు తమ సమాచారాన్ని సమర్పించాలన్నారు. నిధుల కేటాయింపు ఖర్చు ఇతర జిల్లాలకు బదిలీ చేసిన నిధులు, జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టుల వివరాలు, దానికి గాను సేకరించిన భూ వివరాలను జిల్లా కలెక్టర్లు సమర్పించాల్సి ఉంటుందని, అదే విధంగా ప్రాజెక్టు వివరాలు, దానికి గాను సేకరించిన భూ వివరాలను జిల్లా కలెక్టర్లు సమర్పించాల్సి ఉంటుందని, అదేవిధంగా ప్రాజెక్టు వారీగా వివరాలను చీఫ్ ఇంజనీర్లు సమర్పించాలని ఆయన సూచించారు. దీంతో పాటు భూ సేకరణ కోసం ఇస్తున్న పేపర్ నోటిఫికేషన్, గెజిట్ ప్రచురణ అంశాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ జోషీ జిల్లా కలెక్టర్లతో చర్చించారు. జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఎస్ఆర్ఎస్పీ భక్తరామదాసు ప్రాజెక్టుల భూ సేకరణ కోసం ప్రభుత్వం విడుదల చేసిన రూ. 123 కోట్లకు గాను ఇప్పటి వరకు రూ. 110 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఎస్ఆర్ఎస్పీకు సంబంధించి 910 ఎకరాలు, భక్తరామదాసు ప్రాజెక్టుకు సంబంధించి 123 ఎకరాలు భూ సేకరణ చేపట్టడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇంకనూ 16ఎకరాలు సేకరించాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. దీంతో పాటు జిల్లాలో మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి జాలిమూడి, ఎన్‌టీఆర్ కెనాల్‌కు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తయ్యిందని, దీనికి సంబంధించిన నిధులు విడుదల కోసం కలెక్టర్ కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఆర్ఎస్పీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డీఈ శ్రీనివాసులు, భక్తరామదాసు ప్రాజెక్టు డీఈ రామకృష్ణ, సీతారామ ప్రాజెక్టు డీఈ రాందాసు, భూ సేకరణ విభాగపు డిప్యూటీ తహసీల్దార్ మీనన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే అజయ్ శుభాకాంక్షలు

ఖమ్మం నమస్తేతెలంగాణ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావును ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నివాసంలో ఆయనతో భేటి అయిన ఎమ్మెల్యే ఖమ్మంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నివేధించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, ఖ మ్మం నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో అమలు జరుగుతున్నాయన్నారు. దాదాపు 800కోట్లతో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మంజూరు చేసినందుకు సీఎంకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు షాదీముబారక్, కల్యాణలక్ష్మికి సంబంధించి 1300మంది వివాహితులకు చెక్కులను అందించామని, ఇటీవల 315చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేయడం జరిగిందన్నారు. ఖ మ్మం అభివృద్ధికి ప్రభుత్వం చూపుతున్న సహకారం ఖ మ్మం ప్రజలు మరువలేరని, ఈ విధంగానే భవిష్యత్‌లో ఖమ్మం అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనకు స హాయ, సహకారాలు అందించాలని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతంగా గడపగడపకు తీసుకెళ్లేందుకు కృషి చేసి పార్టీ అభ్యున్నతికి పనిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ నూతన సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వానికి శుభపరిణామాలు మెండుగా ఉంటాయని ఎమ్మెల్యే అజయకుమార్ ఆకాంక్షించారు.

రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

బోనకల్లు, జనవరి 2 : రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం టీఆర్ఎస్ మండల కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు, రైతుసంఘం నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన వాగ్దానాలను సీఎం కేసీఆర్ అమలు పరుస్తున్నారన్నారు. 24 గంటలు విద్యుత్‌ను జనవరి 1 నుంచి రైతులకు అందిస్తున్నారని వివరించారు. రైతుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని వివరించారు. కోట్లాది రూపాయలు వ్యవసాయ రంగానికి కేటాయించి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు చేస్తూ రైతులకు అండగా నిలిచారన్నారు. సబ్సిడీలపై యంత్ర పరికరాలను అందిస్తూ నూతన వ్యవసాయ పద్ధతులను రైతాంగానికి తెలియజేస్తూ అధిక దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నాటి పాలకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారంలో ఉంటుందని చెప్పిన వారికి సీఎం కేసీఆర్ దీటైన గుణపాఠం చెప్పి రాష్ట్రంలో విద్యుత్ వెలుగులను వెదజల్లారన్నారు. భూ ప్రక్షాళన కార్యక్రమం చేపట్టడంతో రైతులకు భూమిపై పూర్తి హక్కులు కల్పించడానికి ప్రభుత్వం పయణిస్తుందన్నారు. ప్రతి ఎకరాకు రెండు పంటలకు రూ.8 వేలను రైతుల ఖాతాల్లో జమచేయబోతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు సీఎం కేసీఆర్ పరిపాలనపై విమర్శలు మానుకొని ప్రభుత్వానికి సహకరించే విధంగా పయణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షుడు కాకాని శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి మోర్ల నరసింహారావు, రైతు నాయకులు యనిగండ్ల మురళీ, ముక్కపాటి వీరయ్య, బోయినపల్లి మురళీ, టీఆర్ఎస్ మాజీఅధ్యక్షులు రేగళ్ల వీరయ్య, బోయినపల్లి ఫకీరయ్య, మండల యువత అధ్యక్షులు తాల్లూరి డేవిడ్, ఆదూరి ప్రసాద్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు టీఆర్ఎస్ నాయకుల శుభాక్షాంక్షలు

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 2 : వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షేక్ సోందు నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌లాల్ మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఆర్ఎస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, పట్టణ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మండేపూడి సత్యనారాయణ, కొత్తా వెంకటేశ్వరరావు, షేక్ పాషా, మాదినేని ప్రసాద్, సూర్యదేవర శ్రీధర్, పూర్ణకంటి రామారావు, బానోత్ క్రిష్ణ, గుజ్జర్లపూడి దేవరాజు, తిరపతిరావు, ముదిగొండ్ల పుల్లయ్య, కౌసర్, వీరబాబు, బోసు, అన్వర్, ఏలూరి నర్సింహారావు, లింగారావు, వెంకటగౌడ్, తిరపతయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకులు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM
ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

క్రీడాకారులకు 'నేస్తం' ఆర్థిక సహాయం..

కూసుమంచి : స్టూడెంట్ జాతీయ స్థాయి ఒలంపిక్స్ అథ్లెటిక్స్ పోటీలకు కూసుమంచి గ్రామానికి చెందిన వినయ్‌కుమార్, బోదెబోయిన ప్రభుతేజలు ఎంపిక కాగా, వారికి మండలానికి చెందిన నేస్తం వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో మంగళవారం చేయూతనందించారు. జనవరి 3 నుంచి హర్యానాలో జరిగే అథ్లెటిక్స్ పోటీలకు వినయ్‌కుమార్, ప్రభుతేజలు హాజరుకావాల్సి ఉండగా, వారి ప్రయాణ ఖర్చుల కోసం నేస్తం సొసైటీ సభ్యులు కొంత అర్థిక సహాయాన్ని అందించగా ఎస్ఐ రఘు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఘు మాట్లాడుతూ నేస్తం వెల్ఫేర్ సొసైటీ చేసే కార్యక్రమం చాలా గొప్పదని, వారికి అభినందనలు తెలిపారు. నేస్తం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చిలకల నాగార్జున మాట్లాడుతూ కూసుమంచి గ్రామానికి చెందిన నిరుపేద యువకులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వినయ్, ప్రభులు మాట్లాడుతూ చేయూతనందిచిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సభ్యులు గౌరవ సలహాదారులు కనకం మైసయ్య, ఇన్‌చార్జ్ మాదాసు ఉపేందర్, కోశాధికారి కొలకపొంగు సతీష్, ఉపాధ్యాక్షులు జ్యోతుల శివ, సభ్యులు కొండ విజయ్, నలగాటి సురేష్‌బాబు, దామళ్ల సురేష్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం

అస్తవ్యస్తంగా ఐసీడీఎస్ పాలన

- అంతా తానై వ్యవహరిస్తున్న ఓ ప్రైవేటు వ్యక్తి
- మంత్రి సొంత నియోజకవర్గంలో కళంకం తెస్తున్న వైనం
- దీర్ఘకాలంగా విధుల్లో సూపర్‌వైజర్లు.. చుట్టపు చూపుగా సీడీపీఓ

సత్తుపల్లి : రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ, శిశుసంక్షేమ శాఖకు అగ్రతాంబూలం అందిస్తూ మంత్రి తుమ్మల సూచనల మేరకు పెద్ద పీట వేస్తుంటే క్షేత్రస్థాయిలో కొందరు వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతూ అప్రతిష్ట మూటగడుతున్నారు. సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలో సత్తుపల్లితో పాటు వేంసూరు మండలాలు ఉన్నాయి. మొత్తం 8 ప్రాజెక్టులకు గాను సుమారు నెలరోజుల క్రితం ఓసూపర్‌వైజర్ బదిలీపై వెళ్లగా సత్తుపల్లి మండలంలో ప్రస్తుతం ఐదు ప్రాజెక్టులకు గాను ముగ్గురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వేంసూరు మండలంలోని రెండు సెక్టార్లకు ఇద్దరు సూపర్‌వైజర్లు ఉండగా వీరంతా సుదీర్ఘకాలంగా ఇక్కడే విధులు వెళ్లదీస్తున్నారు. ఇదంతా ఓ ఎత్తు కాగా ప్రాజెక్టు కార్యాలయ విషయాల్లో ఓ ప్రైవేటు వ్యక్తి తన స్వంత మనిషి బాధ్యతల్లో ఉన్నారని చెప్పుకుంటూ అంతా తానై వ్యవహరించడం తీవ్ర చర్చకు దారితీస్తుంది. బిల్స్ విషయం మొదలు సరుకుల దిగుమతి వరకు అంతా తన చెప్పుచేతుల్లోనే నడుస్తుందని ఆరోపణలు న్నాయి. చలనం లేనిదే పని జరగదనేది కార్యాలయంలో వినికిడి. ఇక పోతే ఆంధ్రా నుంచి నిత్య రాకపోకలు చేస్తున్న సీడీపీవో సైతం ఆయన గారి కనుసన్నల్లోనే పనిచేస్తారనేది ప్రచారం. సీడీపీవో వాహన కాంట్రాక్టు ఒప్పందం సైతం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. తాను చెప్పినవారికే ఆ ఒప్పందం జరగాలని హుకుం జారీ చేసినట్లు తెలిసింది. ఇటీవల జరిగిన అంగన్‌వాడీ టీచర్ల నియామక ప్రక్రియలో సైతం ఆపేరు బాగా వినపడింది. అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకులు దిగుమతయ్యే సమయంలో ఒక్కో సరుకుకు ఒక్కో లెక్క ప్రకారం ముట్టజెప్పాల్సిందేననేది ఇక్కడ రివాజుగా మారింది. ప్రధానంగా బిల్స్ సమయంలో వసూళ్ల పర్వం అంతా ఆయన చెప్పుచేతల్లోనే జరుగుతుందనేది ప్రధాన ఆరోపణ. స్థాన'చలనం' లేకనే సూపర్‌వైజర్లు సైతం మూస పనితీరుకు అలవాటు పడినట్లు గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు. మొక్కుబడిగా కొన్ని కార్యక్రమాలను మాత్రం ఆర్భాటంగా, తంతునుగా చేస్తూ అన్ని కార్యకలాపాలు ఇదే రీతిలో జరుగుతున్నాయనేలా షో చేయడం పరిపాటిగా మారింది. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తే తప్ప ప్రాజెక్టు పని తీరు మెరుగుపడే పరిస్థితి లేదంటున్నారు ప్రజలు.

ఎన్నెస్పీ ఎడమ కాలువపై కేంద్ర జలసంఘం ఇంజనీర్ల పర్యటన...

నీటి నష్టం వివరాల సేకరణ

ఖమ్మం సిటీ, జనవరి 2: నాగార్జునసాగర్ ఎడమ కాలువ 0 కిలో మీటర్ నుంచి 10వ కిలో మీటర్ వరకు కేంద్ర జలసంఘం ఇంజనీర్లు మంగళవారం పర్యటించి నీటి లోతు, పరిణామం తెలుసుకున్నారు. కేంద్ర జలసంఘం డిప్యూటీ డైరెక్టర్, నీటి నష్టం అంచనాల కమిటీ కన్వీనర్ ఆనంద్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్‌బాబు, నీటి నష్టం అంచనాల కమిటీలో రాష్ట్రం నుంచి ఉన్న ఇద్దరు సభ్యుల్లో ఒకరైన ఖమ్మం ఈఈ మంగళపూడి వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కమిటీ సభ్యుల్లో ఇద్దరు అయిన నూజివీడు డీఈ శ్రీనివాస్, కంచర్ల డీఈ పరవహంస ఈ పర్యటనలో ఉన్నారు. 10 కిలో మీటర్ వరకు పర్యటించిన ఇంజనీర్ల బృందం హైడ్రోమీటర్ల ఆధారంగా కాలువ నీటిలోతు, వేగం, పరిణామం పలు చోట్ల తెలుసుకున్నారు. మధ్యమధ్యలో జరుగుతున్న నీటి నష్టం ఎంత..? వాడకం ఎంత..? లాంటి వివరాలను సేకరించారు. వీరు సేకరించిన ఆధారాల ఆధారంగా నివేదికను తయారు చేసి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అందజేస్తారు. ఈ పర్యటనలో నాయకన్‌గూడెం డీఈ అక్బర్ పాషా, మిర్యాలగూడెం డీఈ సంపత్‌కుమార్‌లు ఉన్నారు.



ఎడమకాలువపై ఇంజనీర్ల బృందం..

సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే అందిస్తాం..

గోవులను రహదారులపై వదిలేస్తే రోజుకు రూ.500

కేఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మేయర్ పాపాలాల్




కేఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ పాపాలాల్ తదితరులు..

ఖమ్మం, నమస్తేతెలంగాణ : నగరపాలకసంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం మంగళవారం సాయంత్రం కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో మేయర్ పాపాలాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా మాట్లాడుతూ కార్పోరేషన్ కార్యాలయంలో అన్నిరకాల పౌరసేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తామన్నారు. దీనికి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను త్వరలోనే తీసుకువస్తున్నామని తెలిపారు. గ్రేటర్ వరంగల్ తరహాలో మీసేవ ద్వారా నగర ప్రజలకు సులువైన పద్ధతిలో సేవలు అందించేందుకు కసరత్తు చేస్తున్నామని వెల్లడించారు. అనంతరం స్టాండింగ్ కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మామిళ్లగూడెం అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదిత రోడ్డుకు అవసరమైన స్థల సేకరణ ఫైలును కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు సమర్పించుట, భూసేకరణ ఖర్చుకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి చెల్లించే అంశం వాయిదావేస్తూ తీర్మానించారు. ఖమ్మం నుంచి పాపటపల్లి వయా కామంచికల్ రోడ్డుకు సంబంధించి సర్వేనంబర్ 93,94,95లలో 27 కుంటల భూమికి పరిహారం చెల్లించే విషయాన్ని వాయిదా వేశారు. అదేవిధంగా నగరంలోని రహదారులపై తిరిగే పశువులను గోశాలకు తరలించాలని కమిటీ నిర్ణయించింది. ఒక్కొక్క పశువును గోశాలకు తరలించే నిమిత్తం రవాణాఖర్చు రూ. 100, మేత, నీరు, సంరక్షణకుగాను రోజుకు రూ. 400లు కలిపి మొత్తం రూ.500లు అపరాధ రుసుం విధించాలని తీర్మానించారు. పశువులను తీసుకెళ్లాలని వచ్చే యజమానులు తగిన గుర్తింపు పత్రాలను సమర్పిస్తేనే వాటిని విడుదల చేయనున్నారు. రెండవసారి కూడా రహదారుల మీదకు వస్తే అట్టి పశువులను బహిరంగ వేలం ద్వారా విక్రయించి, ఆ సొమ్మును మున్సిపల్ సాధారణ నిధుల్లో జమచేయాలని స్టాండింగ్ కమిటీ సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. సమావేశంలో డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, సభ్యులు ధరావత్ రామ్మూర్తి, పగడాల నాగరాజు, ఎండీ షౌకత్‌అలీ, పునుకుల నీరజ, కనకం లక్ష్మి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీలు రాంచందర్, క్రిస్టోఫర్‌లు పాల్గొన్నారు.

తహసీల్దార్ల సంఘం క్యాలెండర్‌ను

ఆవిష్కరించిన కలెక్టర్

ఖమ్మం సిటీ, జనవరి 2: ఖమ్మం జిల్లా తహసీల్దార్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ మంగళవారం తన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం విజయవంతం కావడం వెనుక తహసీల్దార్ల కృషి ఎంతో ఉందన్నారు. రెవెన్యూ యంత్రాంగం మొత్తం ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విధులు నిర్వహించి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ తహసీల్దార్ల సంఘం (టీజీటీఏ) జిల్లా అధ్యక్షుడు తూమాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జి నర్సింహారావు, కోశాధికారి డీ సైదులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కే చంద్రశేఖర్,



తహసీల్దార్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లోకేష్‌కుమార్

ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శ్రీలత, రఘునాథపాలెం తహసీల్దార్ తిరుమలాచారి, కలెక్టర్ ఏఓ మదన్‌గోపాల్‌లున్నారు.

బాస్కెట్ బాల్ సీనియర్స్ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం..

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి2 : తెలంగాణ సీనియర్ పురుషుల, మహిళల రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ఖమ్మం పెవిలియన్‌గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం సాయంత్రం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ నరేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడాకారులు క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొని తమ జట్టు విజయానికి కృషి చేయాలని చెప్పారు. క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ చేయగా ముఖ్య అతిథి నరేష్‌రెడ్డి క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ తొమ్మిది జిల్లాల నుంచి పురుషుల, మహిళల జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. మూడు రోజుల పాటు జరుగనున్న పోటీల్లో నైపుణ్యం కనబర్చిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయనున్నారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పిస్తున్నారు. బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమణయాదవ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నార్మన్‌ఐజాక్, సీఐలు రాజిరెడ్డి, నాగేంద్రచారి, కార్పొరేటర్లు జంగం భాస్కర్, దీపక్‌చౌదరి, బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏసీపీ, సీఐలు

ఖాతా తెరిచిన పురుషుల జట్టు..

తొలి రోజు జరిగిన పోటీలలో ఖమ్మం పురుషుల జట్టు మహబూబ్‌నగర్‌పై 46-43 ఆధిక్యంతో గెలుపొందారు. రంగారెడ్డి జట్టు నల్గొండపై 85-48 ఆధిక్యంతో, వరంగల్ జట్టు నిజామాబాద్‌పై 71-46 ఆధిక్యంతో గెలుపొందారు.

కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌కు
మహబూబాబాద్ కలెక్టర్‌గా ఇన్‌చార్జ్ బాధ్యతలు..

ఖమ్మం, నమస్తేతెలంగాణ : ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌కు మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ మంగళవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రీతీమీనా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీకి బదిలీ అయ్యారు. దీంతో అక్కడి కలెక్టర్‌గా మరొకరిని నియమించేంత వరకు లోకేష్‌కుమార్ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా కొనసాగనున్నారు. తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున చేపట్టిన ఐఏఎస్‌ల బదిలీల్లో జిల్లా కలెక్టర్ పేరు లేకపోవటం గమనార్హం. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన పలు ప్రతిష్ఠాత్మక పథకాల అమల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఖమ్మం జిల్లాను అగ్రభాగాన నిలిపిన ఘనత కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ సొంతం చేసుకున్నారు. జిల్లాలోని అన్నిస్థాయిల ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలను కొనసాగిస్తూ ఖమ్మాన్ని అభివృద్ధి పథాన నిలిపిన కారణంగానే ప్రభుత్వం ఆయన్ని బదిలీచేయపోవటంతోపాటు మహబూబాబాద్ జిల్లాకు ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించిందనే వాదన వినిపిస్తున్నది.

సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

పోలీస్ అసోషియేషన్ 2018 క్యాలెండర్ ఆవిష్కరణలో సీపీ తఫ్సీర్ ఇక్బాల్



పోలీస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మం క్రైం, జనవరి2 : జిల్లా పోలీసు అధికారుల సంఘం చేసిన వినతులను పరిగణలోకి తీసుకొని పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. మంగళవారం సీపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అసోసియేషన్ 2018 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంఘం చేసిన విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్‌ప్రెసిడెంట్ ఏసోబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ జానీమియా, సభ్యులు సౌకత్‌అలీ, పిచ్చయ్య, చక్రకాధర్‌తదితరులు పాల్గొన్నారు.

వెలుగుమట్ల ఫారెస్ట్‌ను సందర్శించిన కమిషనర్

రఘునాథపాలెం : ఖమ్మం నగర శివారులో గల వెలుగుమట్ల ఫారెస్ట్‌ను డీఎఫ్‌వో సునీల్ ఎస్ హిరామత్, ఖమ్మం నగర పాలక కమిషనర్ సందీప్ కుమార్ ఝూలు సందర్శించారు. ఉదయం మార్నింగ్ సైక్లింగ్‌లో భాగంగా వెలుగుమట్ల ఫారెస్ట్ ప్రాంతానికి చేరుకొని జరుగుతున్న పనులను పరిశీలించారు. పార్క్‌లో పట్టణ ప్రజలకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించుకున్నారు. పార్క్ పనులను వీలైనంత త్వరలో పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆ దిశగా పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పార్క్ లోపల ప్రాంతాన్ని కలియతిరిగి పరిశీలించారు.

అన్నిదానాల్లో అన్నదానం గొప్పది..

రఘునాథపాలెం, జనవరి2 : అన్నిదానాల్లో అన్నదానం ఎంతో గొప్పదని ఖమ్మం మహిళా స్టేషన్ సీఐ అంజలి అన్నారు. సోమవారం దక్కన్ టీవీ స్టాపర్ కుమార్తె అంజలి పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం నగరం ఇల్లెందు రోడ్డులో గల అన్నం సేవా ఫౌండేషన్‌లో గల అనాథలకు అన్నదానం కార్యక్రమం జరిగింది. దీనికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పుట్టిన రోజు కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు ప్రసేన్, గోవింద్, అప్పారావు, అన్నం సేవా ఫౌండేషన్ అధినేత అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

మయూరిసెంటర్, జనవరి2 : నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌కు మంగళవారం ఆయన చాంబర్‌లో సహాయ పౌర సంబంధాల అధికారి, టీఎన్‌జీవోస్ జిల్లా జాయింట్ సెక్రటరీ వల్లోజు శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా పదోన్నతి పొందిన శౌరికి సన్మానం..

ఖమ్మం క్రైం, జనవరి2 : ఖమ్మం కమాండ్ కంట్రోల్‌లో ఏఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తూ ఎస్సైగా పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న శౌరిని ఏసీపీ రామానుజం, కమాండ్ కంట్రోల్ పోలీసులు మంగళవారం పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. శౌరి జిల్లాలో వివిధ స్టేషన్ల పరిధిలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజల, పోలీస్ అధికారుల మన్ననలను పొందుతూ అంచెలంచెలుగా ఎస్సైగా పదోన్నతి పొందారు. గత ఏడాది కాలంగా కమాండ్ కంట్రోల్‌లో ఏఎస్సైగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమాండ్ కంట్రోల్ పోలీసులు, హోంగార్డు ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

విలేకరుల సమావేశంలో

కొండూరు సత్యనారాయణ

మయూరిసెంటర్, జనవరి2 : బీసీల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని తెలంగాణ రజక సంఘాల రాష్ట్ర సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. మంగళవారం నగరంలోని జడ్పీ గెస్ట్‌హౌజ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత పాలకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఆనాటి ఉద్యమ నేత, సీఎం కేసీఆర్ బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యతను ఇస్తూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు జరుపుతున్న సీఎం కేసీఆర్ ఒక్కరేనని ఆయన అన్నారు. ఆంధ్రా పాలకుల పాలన కంటే తెలంగాణ కల సాకారం అయిన అనతికాలంలోనే అల్పసంఖ్యాక వర్గాలవారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2010-2014 వరకు సంక్షేమానికి 7029 కోట్ల బడ్జెట్ కేటాయిస్తే, సీఎం కేసీఆర్ 2015-2017 వరకు బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.4,454కోట్లు, సంక్షేమరంగానికి రూ.25వేల561 కోట్లు కేటాయించారని, అదేవిధంగా 2017-18 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో బీసీల సంక్షేమశాఖకు రూ.5070-36 కోట్లు కేటాయించారని తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొండూరు సత్యనారాయణ

రజక, నాయి బ్రాహ్మణుల ఫెడరేషన్‌లకు రూ.500కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు, చేనేత సంస్థకు రూ.1200కోట్లు కేటాయించారని ఆయన అన్నారు. బీసీ కులాల్లో ఎంబీసీ కులాల నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని సీఎం కేసీఆర్ రాష్ట్ర బీసీ కమిషన్‌ను ఆదేశించారని ఆయన గుర్తుచేశారు. వ్యక్తి గత రుణాలే కాకుండా బీసీలలో సామాజిక విద్యాభివృద్ధికై, ఆర్థికాభివృద్ధి కోసం కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కలిసి కృషి చేస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంబీసీ జిల్లా అధ్యక్షులు షకీనా, కార్యదర్శి దరిపల్లి శ్రీనివాస్, రజక సేవా సంఘం రాష్ట్ర సాంస్కృతిక విభాగ రాష్ట్ర అధ్యక్షుడు తిర్మలగిరి రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, జిల్లా కార్యదర్శి తమ్మారపు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు డివిజన్లలో మేయర్ పాపాలాల్ పర్యటన..

పారిశుధ్య నిర్వహణపై

అసంతృప్తి వ్యక్తం చేసిన మేయర్

మయూరిసెంటర్, జనవరి2 : కార్పొరేషన్ పరిధిలో 40, 41వ డివిజన్లు అయిన ప్రకాష్‌నగర్, సుందరయ్యనగర్ ప్రాంతాలలో మేయర్ పర్యటించి పారిశుధ్య నిర్వహణ పనులను మంగళవారం పరిశీలించారు. ఆయా డివిజన్లలో ఎక్కడికక్కడ చెత్త కుప్పలు ఉండటంపై పారిశుధ్య పర్యవేక్షకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత జవాన్‌కు మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రైన్లలో చెత్త నిండి ఉండటంతో సిబ్బందిపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో ఆయా డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ మెరుగు పడకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 40వ డివిజన్ శివాలయ రోడ్‌లో అసంపూర్తిగా వదిలేసిన డ్రైనేజీని వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మున్నేరు దగ్గర గల శ్మశాన వాటికలో చెత్త పోస్తున్న వారిని నియంత్రించడానికి గేట్లు ఏర్పాటు చేస్తామని మేయర్ తెలిపారు. ప్రకాష్‌నగర్ మెయిన్ రోడ్‌లో ఎప్పుడో వేసిన పైపులైన్ కావడం మూలంగా అనేక చోట్ల లీకేజీలు ఏర్పడ్డాయని త్వరలో ఈ ప్రాంతంలో మిషన్ భగీరథ పథకం (అమృత్) కింద పైపులైన్ నిర్మించి ఈ లీకేజీలు అయ్యే పైపులను డైవర్ట్ చేస్తామని, ఆ తర్వాత రోడ్ నిర్మాణం చేపడతామని తెలిపారు. అంతేకాకుండా సుందరయ్యనగర్‌లో అనేక చోట్ల లింక్ రోడ్లు, పైపులైన్స్ త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా శ్మశాన వటికకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వెంటనే గేట్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాలడుగు పాపారావు, నీలం జయమ్మ కృష్ణ, కొప్పెర సరిత ఉపేందర్, ఎస్సై బాబు, పుల్లయ్య, గుర్వయ్య తదితరులు పాల్గొన్నారు.



నగరంలో పర్యటిస్తున్న మేయర్ పాపాలాల్

ఉపాధ్యాయ సంఘాల డైరీ ఆవిష్కరణ..





కూసుమంచి: పీఆర్‌టీయూ కాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీలను, యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

కూసుమంచి, నమస్తే తెలంగాణ/తిరుమలాయపాలెం , జనవరి 2: మండల కేంద్రంలోని మండల విద్యాధికారి, ఎంపీడీవో కార్యాలయా ల్లో మంగళవారం పీఆర్‌టీయూ, టీపీటీఎఫ్,టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి,ఎంపీడీవో విద్యాచందన, ఎంఈవో రామాచారి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు బారీ వీరభద్రం, పీఆర్‌టీయు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యాక్షులు జీ.వి.రమణ, నాయకులు పాపారావు, మురళి, జయమ్మ, వాణి, వెంకటకుమారి , టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.నర్సింహరావు, టి.రామకోటి, జిల్లా కౌన్సిలర్ ఎం.ఉమాదేవి, జి.మల్లయ్య, ఉపాధ్యాయులు బి.లక్ష్మయ్య, సీహెచ్. స్వరూప, కార్యదర్శులు సిహెచ్.జ్యోతి, చంద్రయ్య, నాగేంద్రబా బు, ఆకాడమిక్ సెల్ కన్వీనర్ ఎస్.ప్రభాకర్,



తిరుమలాయపాలెం:కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అశోక్, ఎంపీడీవో వెంకటపతిరాజు

సభ్యులు నారాయణ, కె.వెంకన్న, ఉపేందర్, రవీందర్‌నాయక్, శ్రీను, విజయ్‌రాజు, ఉమాదేవి, శిరోమణి,యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.విక్రమ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం.నర్సయ్య, మండల కమిటీ అధ్యక్షులు సిహె.లక్ష్మినారాయణ, కార్యదర్శులు ఎల్.వీరబాబు, పి.కృష్ణ, ఎం.రాణి, టి. విజయలక్ష్మి, బి.రాధికరాణి, ఎండి.జావీద్, డి.రవికిరణ్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో ఆవిష్కరించిన ఎంపీపీ

తిరుమలాయపాలెం: స్థానిక మానవ వనరుల కేంద్రం వద్ద మంగళవారం టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, పీఆర్‌టీయూ కేలండర్‌ను వేర్వేరుగా ఆవిష్కరించారు. ఎంపీపీ కొప్పుల అశోక్, ఎంపీడీవో వెంకటపతిరాజు, ఎంఈవో ఇటికాల సత్యనారాయణలు కేలండరును అవిష్కరించా రు. ఈసందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్షకార్యదర్శులు కే.ఉప్పల య్య, ఎం.రవికుమార్, లీలా, పి.రవికుమార్, జ యశ్రీ, వెంకటేశ్వరెడ్డి, మక్బూద్‌అలీ, షమ, రామారావు, విజయలక్ష్మి, అనిత, టీపీటీఎప్ నాయకు లు ఏవీ నాగేశ్వరరావు, ఆర్ అనుమతిదేవి, కమ్ముకోట నాగేశ్వరరావు, పీఆర్‌టీయూ నాయకులు, పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

ఖమ్మం రూరల్, జనవరి 2: అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని గిరిజన నాయకుడు రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దతండాలో గల అంజనేయస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాల సంతోషంగా ఉందన్నారు. అంజనేయస్వామి ఆశీస్సులు అందరికి ఉండాలన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నేలకొండపల్లి, జనవరి 2: మండలంలోని చెరువుమాధారం గ్రామంలో చెరువుమాధారం యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రెండు రోజులపాటు ఎడ్లబండ్ల పోటీలు, కబడ్డీ, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా విజేతలకు బహుమతులను పోలీసుశాఖకు చెందిన తేజావత్ వడ్డేకిషోర్ ప్రదానం చేశారు. కబడ్డీలో అంకమ్మయూత్‌కు ప్రథమ, ఎన్‌సీప మజీద్ బజార్‌కు రెండో బహుమతి, ముగ్గుల పోటీల్లో స్వాతి, మంజు, ఎండ్లబండ్ల పోటీల్లో లక్ష్మయ్య, వెంకయ్య తదితరులకు అందజేశారు. కార్యక్రమంలో షేక్ మౌలాలీ, నందిగామ కిరణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

నేలకొండపల్లి, జనవరి 2: ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఎంపీపీ నందిగామ కవితారాణి కోరారు. నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రభుత్వ పాఠశాలల హెచ్ ఎంల సమావేశంలె ఎంపీడీవో పురుషోత్తం మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో పురుషోత్తమరావు, ఈవోపీఆర్డీ ప్రభాకర్‌రావు, పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నంట్రస్టుకు అప్పగించిన పోలీసులు

కూసుమంచి, నమస్తే తెలంగాణ: మతిస్థిమితం లేని ఓ అభాగ్యుడ్ని కూసుమంచి పోలీసులు అన్నం ట్రస్టుకు పంపించారు. గత రెండు రోజులుగా కూసుమంచిలో తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తిని స్థానికులు కూసుమంచి పోలీసులకు సమాచారం అందించగా, మంగళవారం ఎస్‌ఐ రఘు తన సిబ్బందితో కలిసి సంఘటనకు చేరుకుని అతనితో మాట్లాడి అడ్రస్ తెలుసుకునేందుకు ప్రయత్నించడంతో ఆయన హిందీ మాట్లాడుతుండటంతో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఎస్‌ఐ అన్నం ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ అన్నం శ్రీనివాస్‌రావుకు సమాచారం అందించగా, వారు కమిటీ సభ్యులను పోలీస్‌స్టేషన్‌కు పంపించారు. మతిస్థిమితం లేని వ్యక్తిని అప్పగించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐలు రహూఫ్, చీమా,హెడ్‌కానిస్టెబుళ్లు బాబురావు, రాఘవ, కానిస్టెబుళ్లు వెంకట్రావ్, శ్రీనివాస్, హనుమంత్ రావు, చిరంజీవి, వెంకయ్య, కృష్ణా, నాగేశ్వరరావు, హుస్మాన్ పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి

నేలకొండపల్లి, జనవరి 2: విద్యార్థులు చదువుతో పాటుగా పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, మంచి క్రమశిక్షణతో కలిసి ఐక్యంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణశాస్త్రి తెలిపారు. మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో జూనియర్ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం శీతాకాల ప్రత్యే క శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శ్రమదానం చేయడంతో పాటు అనేక సామాజిక అంశాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌ఎస్‌ఎస్ బృందం ఆధ్వర్యంలో మొక్కలు



మొక్కలు అందజేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ బృందం

నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్లమూడి యేసు, పాఠశాల హెచ్‌ఎం స్వర్ణలత, ప్రొగ్రామ్ అధికారి ఆమోస్, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, భాస్కర్, పమోదు, రాజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పనే జాగృతి లక్ష్యం

ఖమ్మం రూరల్, జనవరి 2: నిరుద్యోగులకు ఉపాధి కల్పనే తెలంగాణ జాగృతి లక్ష్యమని జిల్లా కన్వీనర్ గుంటి సుందర్ అన్నారు. మంగళవారం మండలంలోని పోలేపల్లి గ్రామంలో సర్పంచ్ అక్కినేపల్లి వెంకన్న అధ్యక్షతన జరిగిన అవగహన సదస్సులో ఆయన మాట్లాడుతూ నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్డులో గల తమ సెంటర్‌లో నిరుద్యోగ యువతీ, యువకులకు జీఎస్‌టీ, లాజిస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, వెల్‌నెస్ తదితర కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపీ కవిత ఆదేశాల మేరకు యువతకు ఉపాధి అవకశాలు కల్పించేందుకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సెల్ నెం.9963874356 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జాగృతి సభ్యులు రామారావు, సైదేశ్వరావు, సిబ్బంది ఉన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణ స్థలంలో జంగిల్ క్లియరెన్స్

నేలకొండపల్లి, జనవరి 2: మండలంలోని చెన్నారం గ్రామంలో ప్రభుత్వం ఇటీవల సుమారు రూ.2 కోట్ల రూపాయలతో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేసింది. సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడంతో త్వరలోనే నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ప్రభుత్వ స్థలంలో చెట్లు ఉండటంతో ఆ స్థలాన్ని టీఆర్‌ఎస్ నాయకులు, రైతు సమన్వయ సమితి మండల డైరెక్టర్ మంకెన వెంకటేశ్వరావు తన సొంత ఖర్చులతో జేసీబీ ద్వారా మంగళవారం జంగిల్ క్లియరెన్స్ చేయించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలోని రైతులకు కరెంటు ఇబ్బందులు తప్పుతాయని ఆయన తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఖమ్మం రూరల్, జనవరి 2: మండలంలోని తల్లంపాడు హైస్కూల్‌లో బుధవారం జరిగే సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా సేర్వోస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'పూలే జీవితం అవగహన' అనే ఆంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపోందిన విజేతలకు బుధవారం నగరంలో జరిగే జయంతి వేడుకల్లో బహుమతులు ఇవ్వనున్నట్లు సేర్వోస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జిల్లేపల్లి ముత్యం, గ్రామ కమిటీ మెంబర్ మారగాని లావణ్య తదితరులు తెలిపారు. నగరంలో జరిగే పూలే జయంతి వేడుకలను జయప్రదం చేయాలన్నారు.

ముత్తారం రామాలయంలో ప్రత్యేక పూజలు



ముదిగొండ, జనవరి 2: గోదాదేవి కల్యాణం సందర్భంగా మండలంలోని ముత్తారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ధనుర్మాసం మొత్తం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ వనం నరహరిరావు తెలిపారు. ధనుర్మాసం మొత్తం తెల్లవారుఝామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుప్పావై పఠనం, ఈనెల చివరి వరకు భక్తులకు గోత్రనామాలతో అష్టోత్తర, సహస్రనామా పూజలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా ఈనెల 14న దేవాలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తామని, ఈ కల్యాణానికి సీఎం సీపీఆర్‌వో వనం జ్వాలా నర్సింహారావు దంపతులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు జరిగే అలయ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

రైతులకు సబ్సిడీపై జింక్ సల్ఫేట్ పంపిణీకి సిద్ధం


ముదిగొండ, జనవరి 2: రబీ సీజన్‌లో రైతులకు పంపిణీ చేయటానికి జింక్ సల్ఫేట్ సబ్సిడీపై అందిస్తున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారి రాధ తెలిపారు. రబీ సీజన్‌లో వరి నాట్లు వేసే రైతులు జింక్ దాతులోపం రాకుండా ఉండేందుకు గాను ముందుగానే దమ్ములోనే జింక్ సల్ఫేట్ వేసినట్లైతే లోపాన్ని సవరించవచ్చునని ఆమె వివరించారు. రైతులకు 10 కిలోల ప్యాకెట్‌లో జింక్ లభ్యమవుతుందని ప్రభుత్వం సబ్సిడీపై అందరూ రైతులకు అందించటానికి సిద్దంగా ఉంచిందని ఆమె వివరించారు. కావాల్సిన రైతులు తమ పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్‌ను తీసుకొని నేరుగా మండల వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చి పొందవచ్చునని ఆమె వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆమె కోరారు.

ఎంపీపీ అశోక్‌కు శుభాకంక్షాలు తెలిపిన అధికారులు

తిరుమలాయపాలె: ఎంపీపీ కొప్పుల అశోక్‌కు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అశోక్‌ను కలిసి ఎంపీడీవో వెంకటపతిరాజు ఆద్వర్యంలో సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో నర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివారావు, టీఆర్‌ఎస్ నాయకులు పోలెబోయిన కొండల్‌రావు, ముదిరెడ్డి లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంటకాలువల్లో పూడికతీత పనులు ప్రారంభం

నేలకొండపల్లి, జనవరి 2: పాలేరు పాతకాలువకు సంబంధించిన పలు తూముల పరిధిలోని పంటకాలువల్లో పూడిక తీత పనులను టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య మంగళవారం ప్రారంభించారు. పంటకాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు రైతుల కోరిక మేరకు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రస్టు ద్వారా ఉచితంగా పనులు చేసేందుకు జేసీబీని ఏర్పాటు చేశారు. పాలేరు పాతకాలువ ద్వారా మండలంలోని చెన్నారం, మండ్రాజుపల్లి కొత్తూరు, మండ్రాజుపల్లి, బోదులబండ గ్రామాలకు చెందిన రైతుల పంటపొలాలకు సాగునీరు అందుతుంది. కాలువకు సంబందించిన 21, 23, 24, 29 తూముల ద్వారా వెళ్లే పంటకాలువల్లో పూడిక పేరుకొని పోవడంతో సాగునీటి కోసం రైతులు అవస్థలు పడుతుండటంతో ఈపనులకు చేపట్టారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల కార్యదర్శి కోటి సైదారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ యడవల్లి సైదులు, సొసైటీ చైర్మన చింతనిప్పు



పూడిక తీత పనులను ప్రారంభిస్తున్న నెల్లూరి భద్రయ్య

సైదులు, ఎంపీటీసీ అనగాని నరసింహరావు, ఆర్‌ఎస్‌ఎస్ మండల డైరెక్టర్ మంకెన వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు గంజికుంట్ల వెంకన్న, మాజీ సర్పంచ్‌లు కడియాల శ్రీనివాసరావు, కట్టెకోల నాగేశ్వరరావు, నెల్లూరి అంబారావు, కట్టెకోల హనుమంతు, అలగడప రాఘువులు, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ అటానమస్ డిగ్రీ ఫలితాలు విడుదల

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: ఎస్ఆర్ అండ్‌బీజీఎన్ఆర్ (అటానమస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిగ్రీ ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించిన మొదటి, తృతీయ, ఐదోవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యూ వీరభద్రయ్య ప్రకటించారు. విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి 60శాతం ఉత్తీర్ణత నమోదు చేశారని ప్రిన్సిపాల్ తెలిపారు. మొదటి, తృతీయ సెమిస్టర్‌లో సీబీసీఎస్ ప్రకారం జీపీఏ రూపంలో, ఐదో సెమిస్టర్‌లో పాత పద్దతిలో మార్కుల రూపంలో విడుదల చేశారు. విద్యార్థులు ఫలితాలను నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థుల మెమోలు రెండు రోజుల్లో అందజేస్తామన్నారు. రీ వాల్యుయేషన్ కోసం కంట్రోలర్, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ జరుపుల రమేష్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎఎల్ఎన్ శాస్త్రీ, కంట్రోలర్ ప్రభాకర్‌రావు, కో ఆర్డినేటర్ టి సుజాత, భౌతిక శాస్త్ర అధ్యాపకులు కె సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభా విద్యార్థులు...

బీఏ మొదటి సెమిస్టర్‌లో వార్సా ముత్యాలు(8.89 జీపీఏ), తృతీయ సెమీస్టర్‌లో ఎన్ శిరీష(8.52), ఐదోవ సెమీస్టర్‌లో వంగూరి చంద్రాకాంత్(87 శాతం) మార్కులు సాధించారు.

బికామ్ మొదటి సెమిస్టర్‌లో బి ఆషా(8.41 జీపీఏ), తృతీయ సెమీస్టర్‌లో ఎం నవీన్(9.2), ఐదోవ సెమీస్టర్‌లో అనిల్‌కుమార్(83శాతం) మార్కులు సాధించారు.

బీఎస్సీలో మొదటి సెమిస్టర్‌లో దేవమాత(8.83 జీపీఏ), తృతీయ సెమీస్టర్‌లో నవీన్(8.75), ఐదోవ సెమీస్టర్‌లో విజయ్‌కుమార్(95శాతం) మార్కులు సాధించారు.

బీఎస్సీ బోటనీలో మొదటి సెమిస్టర్‌లో మానస(9.42 జీపీఏ), తృతీయ సెమిస్టర్‌లో దీప్తి(8.58), ఐదో సెమిస్టర్‌లో భవిత(83శాతం) మార్కులు సాధించారు.



ఫలితాలు విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ వీరభద్రయ్య, అధ్యాపకులు

జిల్లాలో పశువులకు మెరుగైన వైద్య సేవలు

కామేపల్లి, జనవరి 2: జిల్లాలోని పశువులు, గొర్రెలు, మేకలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవడం జరుగుతుందని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి.నర్సింహులు తెలిపారు. మంగళవారం కామేపల్లి పశువైద్యాశాలను తనిఖీ చేసి పలు రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 140పశువైద్యాశాలలు ఉన్నాయని, వీటిలో 11వైద్యశాలలో పశువైద్యాధికారులు లేరని, ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాదవ, గొల్ల, కురమలకు జీవనోపాధి నిమిత్తం జిల్లాలో 16,324 యూనిట్లను మంజూరు చేసిందని, వీటిలో 4,200 యూనిట్లను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు.మిగిలిన యూనిట్లను ఈమార్చి నెలలో అందిస్తామని వెల్లడించారు. ఈనెల 13వరకు పశువులు, గొర్రెలు, మేకలకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, చీడపారుడు, పొదుగు, పాముకాటు వంటి వ్యాధులకు టీకాలు వేస్తామని నర్సింహులు తెలిపారు. అన్ని పశువైద్యాశాలలో నూరుశాతం మందులున్నాయని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో పక్క భవనాలు లేని 10పశువైద్యాశాలలకు భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి నాగభూషణం,ముచ్చర్ల పశువైద్యాధికారి రాకేష్‌కుమార్, సిబ్బంది వి.సురేష్, కార్తీక్, గోపాల మిత్ర ధర్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా సంవవర్ధక శాఖాధికారి నర్సింహులు

విద్యాశాఖ మినిస్టీరియల్ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈఓ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: విద్యాశాఖ మినిస్టీరియల్ స్టాఫ్ ఫోరం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల క్యాలెండర్‌ను మంగళవారం నగరంలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓ వాసంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సిబ్బంది నూతన రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. పనిలో నైపుణ్యాలు పెంపోందించుకుంటూ సమర్ధతను చాటాలన్నారు. అనంతరం నూతన సంవత్సరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కార్యాలయం ఏడీ మురళీకృష్ణ, సూపరింటెండెంట్ పవన్‌రావు, సంఘం అధ్యక్షుడు జీఎస్ ప్రసాద్, యూసఫ్, డీఈఓ సీసీ మాధవరావు, కన్నెబోయిన రాంప్రసాద్ రావు, షాజిద్ తదితరులు పాల్గొన్నారు.



టీ ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మయూరి సెంటర్: ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ 2018 క్యాలెండర్‌ను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు గెల్లా జగన్మోహన్ రావు మంగళవారం నగరంలోని గుట్టలబజార్ కన్యాకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు ఏ అధ్యక్షుడు తీసుకోనటువంటి కార్యక్రమం కొదుమూరి జగన్నాథం కన్వీనర్ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తీసుకుని రాష్ట్రంలో ముందజలో ఉన్నారన్నారు. త్వరలో జిల్లా ఎన్నికల నిర్వహిస్తామని కన్వీనర్ తెలిపారు కార్యక్రమం లో జిల్లా మాజీ అధ్యక్షుడు పులిపాటి ప్రసాద్, మాజీ ప్రధాన కార్యదర్శి కొదుమూరి మధుసూదన్‌రావు, జిల్లా కన్వీనర్ కొదుమూరి జగన్నాథం, ఖమ్మం పట్టణ అధ్యక్షులు ప్రతాపనేని నర్సింహారావు, కార్యదర్శి గోళ్ల రాధాకృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గుమ్మడివెల్లి శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, ఓలేటి రవికుమార్, కొంకిమళ్ల మృత్యుంజయరావుగుప్తా, చక్రవర్తి వెల్లంపల్లి సుబ్బారావు, యోగా నందకుమార్, కొదుమూరి భద్రయ్య, చలపాటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

వనజీవి రామయ్యను సన్మానించిన ప్రజాసంఘాలు

తిరుమలాయపాలెం, జనవరి 2: ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి తిరుమలాయపాలెంలో వనజీవి రామయ్యను ఘనంగా సన్మానించారు. దళిత కాలనీలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు వనజీవి రామయ్య ముఖ్యతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం రామయ్యను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ సర్వయ్య, నాయకులు ఎర్రా శ్రీకాంత్, అంగిరేకుల నర్సయ్య, కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సినిమాలు

ఖమ్మం

వినోద	ఎంసీఏ
ఆదిత్య	ఒక్క క్షణం
శ్రీనివాస	హలో
నర్తకి	ఖాకీ
శ్రీతిరుమల	టైగర్ జిందా హై
శ్రీసుందర్‌మ్యాక్స్	ప్రాజెక్ట్-జడ్
కిన్నెరసాని	2 కంట్రీస్
సాయిరాం	...

మధిర

వాసవి	---
లక్ష్మీశ్రీనివాస	హలో
శాంతి	ఎంసీఏ

సత్తుపల్లి

శ్రీసాయిబాలాజీ	ఎంసీఏ
శ్రీబాలాజీ	హలో
శ్రీనివాస	ఒక్క క్షణం



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పొగోట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.

మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి

ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి



కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న పిడమర్తి రవి

కేసీఆర్‌ను కలిసిన పిడమర్తి రవి

కల్లూరు, జనవరి 2 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ముఖ్యమంత్రి ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడపాలని ఆకాంక్షించారు.

వ్యవసాయ విద్యతో ఏమైనా అభివృద్ధి జరిగిందా..?

- దేశంలో ఎన్ని విశ్వవిద్యాలయాలు గుర్తింపు కలిగి ఉన్నాయి?
- పార్లమెంట్‌లో ఎంపీ పొంగులేటి లిఖితపూర్వక ప్రశ్న

ఖమ్మం సిటీ, జనవరి 2 : గత రెండు దశాబ్దాల్లో భారతదేశంలో వ్యవసాయ విద్య పరిమాణాత్మక స్థానం సాధించిన విషయం వాస్తవమేనా..? దానివలన ఏమైనా అభివృద్ధి ఒనగూరిందా..? అని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్లమెంట్‌లో లిఖితపూర్వక ప్రశ్న అడిగారు. 75విశ్వవిద్యాలయాలకుగాను 58కు మాత్రమే భారతదేశ వ్యవసాయ పరిశోధన, గుర్తింపు కలిగి ఉన్న నేపథ్యంలో వాటి వివరాలు తెలపాలని కోరారు. అధ్యాపక బృందం పరిమిత సంఖ్యలో ఉండటం, ఆధునిక సదుపాయాల లోపం, రిఫ్రెషర్స్ కోర్సులు చేపట్టకపోవడం తదితర కారణాల వలన జరుగుతున్న పరిణామాలు, దానిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలని అడిగారు. అందుకు ఫార్మర్స్ వెల్ఫేర్‌శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ సమాధానమిస్తూ 1999లో 35 వ్యవసాయ విశ్వవిద్యాలయాలుండగా, 2017నాటికి దానిసంఖ్య 75కు పెరిగిందన్నారు. మొదట్లో అవసరమైన ఫ్యాకల్టీ, మెనూ క్యాంపస్‌లో నెలకొల్పినప్పటికీ ప్రాంతీయ డిమాండ్‌ను బట్టి బహుళ ప్రోగ్రాంలను విస్తరించినట్లు తెలిపారు. అందులో భాగంగానే విశ్వవిద్యాలయాలు, కళాశాలలు విస్తరించినట్లు పేర్కొన్నారు. జాతీయ వ్యవసాయ అక్రిడేషన్ బోర్డు, ఐకార్ నిర్ధిష్టమైన నిబంధనలను అనుసరించి 60విశ్వవిద్యాలయాల్లో 3ఫ్యాకల్టీ అధ్యాపకులు జాతీయ వ్యవసాయ ఎడ్యుకేషన్ అక్రిడేషన్ బోర్డు ద్వారా గుర్తింపు సాధించిందన్నారు. సుమారు 5వేల ఫ్యాకల్టీస్ జాతీయ వ్యవసాయ అక్రిడేషన్ బోర్డు ద్వారా రిప్రెష్ కోర్సులను ప్రతి ఏడాది అమలుచేస్తున్నామని, 2016లో కోర్సు వివరాలను అండర్ గ్రాడ్యుయేట్స్ కోర్సులకు అనుసంధానించేందుకు పరిశీలనలు జరుగుతున్నాయన్నారు. దేశంలో వ్యవసాయ ఉన్నతవిద్యను బలోపేతం చేసేందుకు అవరమైన సామగ్రి(తాజా ముద్రణ పుస్తకాలు, ఈ-బుక్స్, సీఈఆర్ఏ పరిధిలోని పత్రికలు)ను అందిస్తున్నామని, దీంతో పాటు సాధారణ అవసరాలకు నిధులు, తాజా పరికరాలతో అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయరంగంలో ఎదుగుదల, నాణ్యత, ఔనత్యాన్ని మెరుగుపరిచేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టంచేశారు.





లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ పూజలు

స్తంభాద్రి ఆలయ అభివృద్ధికి కృషి.. : ఎమ్మెల్యే పువ్వాడ

ఖమ్మం కల్చరల్, జనవరి 2 : స్థల పురాణం గల ప్రాచీన దివ్యక్షేత్రం స్తంభాద్రి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషిచేస్తానని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం నగరంలోని ఆలయాన్ని ఆయన సందర్శించి, స్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు శాస్త్రోక్తంగా అష్టోత్తర, శతనామ అర్చనలు చేయించారు. ఆలయానికి జరుగుతున్న అభివృద్ధి పనులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఎంతో విశిష్టమైన చరిత్ర గల ఆలయంలో గర్భగుడి, మెట్లమార్గం సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా మెట్లమార్గం షెడ్డు నిర్మాణపనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుమ్మరి ఇందిర, పగడాల నాగరాజు, గోలి చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోదండ రాముని కల్యాణం



నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, జనవరి 2 నమస్తే తెలంగాణ : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించారు. పవిత్ర గోదావరి నదీజలాలతో భద్రుని మండపంలోని స్వామివారి పాదాలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం నిత్యకల్యాణమూర్తులను మేళతాళాలనడుమ పల్లకీలో బేడామండపానికి తీసుకొని వచ్చి వైష్ణవ సంప్రదాయం ప్రకారం ముందుగా విష్వక్సేన ఆరాధన జరిపి, పుణ్యాహవచనం గావించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలను సీతారాములకు విన్నవించారు. వేదపండితులు భద్రాచల క్షేత్ర విశిష్టతను, శ్రీరాముని అవతార రహస్యాన్ని, శ్రీరాముడు నడయాడిన ప్రదేశాలను భక్తులకు చక్కగా వర్ణించారు. శ్రీరాముని దర్శనం పరమపావనమని భక్తులకు తెలిపారు. అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య కన్యాదానం, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, బ్రహ్మముడి, వేద ఆశీర్వచనంతో నిత్యకల్యాణ క్రతువును ముగించారు. కనులారా ఈ వేడుకను గాంచిన భక్తుల మది ఆనందసంద్రమైంది. కల్యాణ క్రతువు పూర్తయిన పిదప అర్చకులు శ్రీసీతారాములకు ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి కల్యాణంలో పాల్గొన్న భక్తులకు రామయ్య ప్రసాదాలను, శేషవస్త్రాలను అందజేశారు.

శ్రీ గోవింద మండపంలో రామయ్యకు రాపత్తు సేవ



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాపత్తు సేవల్లో భాగంగా స్వామి వారికి మంగళవారం భద్రాచలంలోని తాతగుడి ప్రాంగణంలోని గోవింద మండపంలో రాపత్తు సేవ నిర్వహించారు. తొలుత స్వామి వారిని అందంగా అలంకరించి మేళతాళాలు, భాజభజంత్రీల నడుమ స్వామి వారిని మండపంలో ఆసీనులను చేసారు.